



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 143 | కర్నూలు | గురువారం జూన్ 19, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi









## పీఎం-కిసాన్ 20వ ఇన్‌స్టాల్‌మెంట్..

దేశంలోని రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన రైతులకు పంట పెట్టుబడి సహాయాన్ని అందించేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్రం ఈ పథకానికి రూపకల్పన చేసింది. ఏడాదికి ఆరు వేల రూపాయలను రైతుల ఖాతాలో వేస్తోంది. విడతకు రూ.2 వేలు చొప్పున ఏడాదిలో మూడు సార్లు అందిస్తోంది ఇప్పటి వరకు 19 విడతల్లో రూ.2 వేల చొప్పున కోట్లాది మంది రైతుల ఖాతాల్లో జమ చేసింది. ఇక, 20వ విడత పీఎం-కిసాన్ నిధుల విడుదలకు సమయం ఆసన్నమైంది. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు వేసేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇప్పటివరకు 20వ విడత పీఎం-కిసాన్ నిధుల విడుదల తేదీ గురించి అధికారిక ప్రకటన రాలేదు. అయితే జూన్ 20వ తేదీన రైతుల ఖాతాల్లోకి 20వ విడత పీఎం-కిసాన్ నిధులు జమ అవుతాయని సమాచారం.మరి, ఈ 20వ విడత పీఎం-కిసాన్ నిధులు అందుకోవాలంటే రైతులు తప్పనిసరిగా రెండు పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. అందులో మొదటిది తప్పనిసరిగా ఇ-కేవైసీ పూర్తి చేసి ఉండడం. రెండోది బ్యాంక్ ఖాతాతో ఆధార్ నంబర్ లింక్ చేసుకుని ఉండడం. ఈ రెండు పనులు పూర్తి చేయడంలో విఫలమైతే పీఎం-కిసాన్ డబ్బులు అందుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి, సాధ్యమైనంత త్వరగా ఈ రెండు పనులను పూర్తి చేసుకోవాలని రైతులకు అధికారులకు సూచిస్తున్నారు.

## లోకేష్‌కు అభినందనలు..

న్యూఢిల్లీ , జూన్ 18: మంత్రి నారా లోకేష్ ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈరోజు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మంత్రి సమావేశమయ్యారు. దాదాపు 25 నిమిషాల పాటు కేంద్రమంత్రితో లోకేష్ చర్చించారు. ఇందులో భాగంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను కేంద్రమంత్రికి లోకేష్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుందని, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. అనంతరం ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.కాగా.. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను మర్యాదపూర్వంగా కలిశారు మంత్రి లోకేష్. సుమారు గంటపాటు వీరి సమావేశం జరిగింది.



ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉపరాష్ట్రపతికి వివరించారు. మరింత వేగవంతమైన అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని ఉపరాష్ట్రపతిని మంత్రి లోకేష్ కోరారు. మంత్రితో పాటు ఉపరాష్ట్రపతిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్, బైరెడ్డి శబరి కలిశారు. ఢిల్లీ పర్యటలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులను మంత్రి లోకేష్ కలుస్తున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్‌తో భేటీ అయిన మంత్రి.. ఈరోజు సాయంత్రం సాయంత్రం 4:30 గంటలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అవుతారు. అలాగే సాయంత్రం 5:30 గంటలకు కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రులతో మంత్రి లోకేష్ చర్చించనున్నారు.


## జగన్ పర్యటనలో అపశృతి



పల్నాడు, జూన్ 18: మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో మరో చోటు చేసుకుంది. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు.అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. ఈరోజు ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి.నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అతిపెద్ద బీమా క్లెయిమ్

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం దశాబ్దకాలంలో ఎన్నడూ చూడనంత పెద్దది. అది మాత్రమే కాదు, ఈ ప్రమాదం ద్వారా బీమా కంపెనీలు చెల్లించాల్సిన క్లెయిమ్‌ల మొత్తం కూడా అంతే భారీగా ఉండబోతోంది. భారతదేశంలో జరిగిన ఈ అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం ఏవియేషన్ ఇన్సూరెన్స్ పరిశ్రమనే షాక్‌లోకి నెట్టింది. ఎందుకంటే.. ఇది దేశంలోనే అత్యంత ఖరీదైన క్లెయిమ్‌లలో ఒకటి. బీమా కంపెనీలు చెల్లించాల్సిన మొత్తం దాదాపు వి475 మిలియన్ల లేదా ?39.4 బిలియన్ల(సుమారు రూ. 4వేల కోట్లు)గా అంచనా వేస్తున్నారు.జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రామస్వామి నారాయణన్ ఈ క్లెయిమ్ మీద స్పందించారు. 'ఈ ఏవియేషన్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ భారతదేశ చరిత్రలో అతిపెద్ద వాటిలో ఒకటి కావచ్చు' అని ఆయన అన్నారు. ఇక, క్లెయిమ్‌ల చెల్లింపుల విషయానికొస్తే మొదట బీమాదారుల హల్ క్లెయిమ్‌ను పరిష్కరిస్తారు. తరువాత ఇతర క్లెయిమ్‌ల వంతు. అయితే, వీటన్నింటిని పరిష్కరించడానికి కొంత సమయం పడుతుందని నారాయణన్ చెప్పారు.నారాయణన్ చెబుతున్నదాని ప్రకారం, విమాన హల్(విమానంలోని కీలకమైన అన్ని



భాగాలు), ఇంజిన్ కోసం క్లెయిమ్ దాదాపు వి125 మిలియన్ల లేదా ?10.44 బిలియన్లుగా అంచనా వేస్తున్నారు. ప్రయాణీకులు, ఇతరుల ప్రాణనష్టానికి అదనపు బాధ్యత క్లెయిమ్‌లు దాదాపు వి350 మిలియన్ల లేదా ?29.23 బిలియన్లు ఉంటుందని లెక్కకడుతున్నారు. బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం 2023లో భారతదేశంలో విమానయాన పరిశ్రమ చెల్లించిన వార్షిక ప్రీమియం కంటే ఈ క్లెయిమ్ మూడు రెట్లు ఎక్కువ. ఈ పరిస్థితుల్లో ఇన్స్యూరెన్స్ కంపెనీలు భారీగా క్లెయిమ్స్ చెల్లించి రావడంతో ఇది మొత్తం ప్రపంచ విమానయాన పునఃభీమా మార్కెట్‌ను ప్రభావితం చేస్తాయని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు చెబుతున్నాయి. ఇది భారతదేశంలోని విమానయాన సంస్థలకు బీమాను మరింత ఖరీదైనదిగా చేసే అవకాశం ఉందని సదరు సంస్థ అంటోంది. విమానయాన పరిశ్రమ అంతటా బీమా ప్రీమియంలు తక్షణం లేదా పాలసీ పునరుద్ధరణ సమయంలో పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఎయిర్ ఇండియాకు కవరేజ్ అందించిన సంస్థలలో జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒకటి.

## లిక్కర్ స్కాం కేసులో చెవిరెడ్డికి రిమాండ్



మద్యం కుంభకోణం కేసుకు సంబంధించి వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. చెవిరెడ్డితో పాటు వెంకటేష్ నాయుడుకు కూడా జులై 1వ తేదీ వరకు రిమాండ్ విధించింది. అంతకు ముందు సిట్ అధికారులు ఆయన్ని మూడు గంటల పాటు విచారించారు. అయితే, సిట్ అధికారులు విచారణ చేసే సమయంలో సమాధానాలు చెప్పకుండా చెవిరెడ్డి ఎదురు ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా చదువుకుని సంతకాలు చేయమని ఇచ్చిన డాక్యుమెంట్ లను చెవిరెడ్డి చించివేశారని సమాచారం.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడులను ఏసీబీ కోర్టులో హాజరుపరచిన సిట్ అధికారులు దర్యాప్తు వీడియో ఫుటేజీని ఏసీబీ కోర్టులో సమర్పించారు. మద్యం కుంభకోణం కేసులో తాను విచారణకు సహకరిస్తానని చెప్పినా అరెస్టు చేశారని చెవిరెడ్డి న్యాయాధికారికి విన్నవించారు. విచారణ సమయంలో తాను చెప్పిన జవాబులు కాకుండా వారి సొంతానికి రాసుకున్నారని తెలిపారు.

## కోల్‌కతాలో కొడాలి నానిని అడ్డుకున్న అధికారులు..

అమరావతి, జూన్ 18: కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని అధికారులు అడ్డుకున్నారంటూ సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతున్న వార్తా కథనాలపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు దృష్టి సారించారు. అందులోభాగంగా వారు దర్యాప్తు చేపట్టారు. అయితే కొడాలి నాని హైదరాబాద్ లోనే ఉన్నట్లు ఏపీ పోలీసులు ధృవీకరించారు. కొడాలి నాని కొలంబో వెళ్తుండగా ఆయన్ని కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో అరెస్ట్ చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో ఏపీ పోలీస్ ఉన్నతాధికారులు.. కోల్‌కతా ఎయిర్‌పోర్ట్ అధికారులతో ఈ వ్యవహారంపై మాట్లాడారు. తాము ఎవరిని అడ్డుకోలేదని వారు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వార్తా కథనాలు వైరల్ కావడం వెనుక ఎవరున్నారనే కోణంలో పోలీసులు.. తమ దర్యాప్తును ముమ్మరం చేశారు. ఉద్రిక్తతలు రెచ్చగొట్టేందుకే ఈ వార్తలు సృష్టించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.



# సంపాదకీయం

## రివర్స్ కౌంటర్ లో చైనా

శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం ఎలాగో, ఆంధ్రా ఒడిశా బోర్డర్ విశాఖ ప్రాంతంలో పండే గంజాయి ఎలాగో.. చైనా భూభాగంలోని అరుదైన లోహాలు కూడా అలాగ. అలాంటి అరుదైన చైనా లోహాల ఎగుమతులు ఆగిపోతే. అదే ప్రస్తుతం ఈ ప్రపంచాన్ని ఆందోళన పరుస్తోంది. ఎర్త్ మేగ్నట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు. అరుదైన ఎర్త్ మాగ్నెట్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించింది. దీంతో ఒక సప్లయ్ చైన్ కి అంతరాయం కలుగుతోంది. ఈ ఆంక్షల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎలక్ట్రిక్ వాహనాలు, రక్షణ రంగంలోని పలు కీలక పరిశ్రమలను ఇవి ప్రభావితం చేసేలా తెలుస్తోంది. అమెరికా, భారత్, జపాన్ వంటి దేశాల్లో ఈ అరుదైన లోహాలపై ఆధారపడి నడుస్తున్న పరిశ్రమలు చాలానే ఉన్నాయి. ఇప్పుడీ లోహాల సరఫరా నిలిచి పోతే పరిస్థితి ఏంటన్నది ఎవ్వరికీ అర్థం కావడం లేదు. వీటి ప్రత్యామ్నయ మార్గాల అన్వేషణ జరుగుతోంది. కానీ అది అంత తేలిగ్గా సాధ్యపడుతుందా? ప్రపంచ దేశాలన్నిటికీ ఈ అరుదైన లోహం 90 శాతం మేర సప్లయ్ అవుతోంది చైనా నుంచే. కార్లు, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్, వెపన్స్ తయారీ వరకూ అన్ని కంపెనీలకూ చైనా సరఫరా చేసే ఈ అరుదైన లోహమే దిక్కు. అందుకే భారత్ లో వాహన ప్రియులను ఆకట్టుకుంటోన్న స్విఫ్ట్ ప్రొడక్షన్ ఆపేస్తున్నామంటోంది సుజుకి.. స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకే ఎగుమతులు. ఇకపై స్పెషల్ లైసెన్స్ ఉన్న కంపెనీలకు మాత్రమే ఎగుమతులు చేసేలా చైనా ప్లాన్ చేస్తోంది. కొత్త విధానం రూపొందించే వరకూ ఈ మేగ్నెట్ల ఎగుమతి నిలిపేసింది డ్రాగన్ దేశం. ఏప్రిల్ 2 నుంచే ఈ నిషేధం అమల్లో ఉందని అంటోంది న్యూయార్క్ టైమ్స్. ఇప్పటికే చైనాలోని అనేక పోర్టుల దగ్గర ఈ ముడి పదార్థాల షిప్మెంట్లు ఆగిపోయినట్టు తెలుస్తోంది. చైనా ఈ లోహాలు, మేగ్నెట్లను ఆపేస్తే.. అమెరికాలోని చాలా కంపెనీలకు కష్టకాలం తప్పదు. అమెరికన్ డిఫెన్స్ మినిస్ట్రీతో కాంట్రాక్టులు కుదుర్చుకుని వెపన్స్ తయారు చేస్తోన్న లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ వంటి కంపెనీలపై నా తీవ్ర ప్రభావం చూపుతుంది. లాఖీడ్ మార్టిన్ తో పాటు టెస్లా, యాపిల్ పై తీవ్ర ప్రభావం. భూమిలోంచి తవ్వి తీసే అరుదైన మూలకాలు, లోహాలతో పాటు మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనా ఎప్పటి నుంచో ఫస్ట్ ప్లేస్ లో ఉంటోంది. ఇక్కడి నుంచే వివిధ రంగాలకు అవసరమయ్యే లోహాలు సరఫరా అవుతున్నాయి. మయన్మార్, లావోస్ నుంచి కూడా ఇవి సరఫరా అవుతున్నా.. ఆ సప్లై చైన్ లోనూ చైనా పాత్ర ఎంతో కీలకం. దీంతో ఈ అరుదైన మూలకాలు, లోహాల కోసం ప్రపంచ దేశాలన్నీ డ్రాగన్ కంట్రీపై ఆధారపడక తప్పని స్థితి. చైనా నుంచి 17 అరుదైన మూలకాల సరఫరా. చైనా నుంచి సప్లై జరిగే 17 అరుదైన మూలకాలను ఎలక్ట్రిక్ కార్లు, మోటార్లు, డ్రోన్లు, రోబోలు, జెట్ ఇంజిన్లు, లేజర్ పరికరాలు, కార్ల హెడ్ లైట్లు, స్పార్క్ ప్లగ్ లు, కెపాసిటర్లు, కంప్యూటర్ చిప్ లు, ఏఐ సర్వర్లు, స్మార్ట్ ఫోన్ల తయారీలోనూ ఈ లోహాలు, మూలకాలతో పాటు మేగ్నెట్లను వాడుతుంటారు. సమారియం, గాడోలినియం, టెర్బియం డిస్ప్రోసియం. చైనా సప్లై చేసే ఈ లోహాల్లో సమారియం, గాడోలినియం, టెర్బియం, డిస్ప్రోసియం, లుటేటియం, స్కాండియం, ఎట్రియం వంటి కీలక మూలకాల ఎగుమతులు ఎప్పుడు నిలిచిపోతాయో.. ఎన్నో రంగాలకిది భారీగా షాకిచ్చేలా తెలుస్తోంది. అమెరికాలో ఒకే ఒక్క అరుదైన లోహాల గని. అమెరికాలో కూడా ఇలాంటి లోహాల గనులున్నాయి. కానీ అది ఒకే ఒక్కటిగా ఉంది. దాన్నుంచి తీసే ముడి సరుకులు.. అక్కడి అవసరాలను తీర్చేలా లేదు. అందుకే ఇంత యద్ధంలోనూ ఉక్రెయిన్ తో యూఎస్ భారీ మినరల్ డీల్ కుదుర్చుకుంది. ఉక్రెయిన్ కాబట్టి దానికంటూ నాటో బలగాలతో పనుంది కాబట్టి.. ఒప్పుకుంది. అదే చైనాకు అలాంటి అవసరమే లేదు. మరి డ్రాగన్ని ఎలా దారికి తేవాన్నది అతి పెద్ద టాస్క్ గా మారింది ట్రంప్ సర్కార్ కి. ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? అంత పెద్ద అమెరికా భూభాగంలో అరుదైన ఖనిజాలు ఎందుకు లేవు? ఉన్నా వాటి తవ్వకాలకు అక్కడొస్తున్న తలనొప్పులేంటి? ఇరవై నాలుగు గంటలూ ఇతర దేశాలపై ఆధారపడ్డమేనా? ఇటు సర్వీస్ పరంగా చూస్తే భారత్, ప్రొడక్షన్ పరంగా చూస్తే చైనా, చాకిరీ పరంగా చూస్తూ ఆఫ్రికా, ఫుడ్డు పరంగా చూస్తే మెక్సికో.. మార్కెట్ పరంగా చూస్తే రకరకాల దేశాలు.. ఏంటీ అమెరికా దుస్థితి? అమెరికా చైనా గొడవ ఈనాటిది కాదు. కేవలం ట్రంపు సుంకాలే కారణం కాదు. అధునాతన చిప్ ల అమ్మకాలను నిషేధించేలా గత బైడెన్ గవర్నమెంట్ లోనూ డెసిషన్ తీస్కుంది చైనా. గాలియం, జెర్మేనియం, యాంటీమోని వంటి సూపర్ హార్డ్ ఖనిజాల అమ్మకాలపై నిషేధం విధించింది డ్రాగన్ కంట్రీ. అరుదైన లోహాలకు రక్షణ రంగానికి లింకు. ఇప్పుడు చైనా లోహాల నిలిపివేత ద్వారా వచ్చే చిక్కేంటంటే.. రక్షణ రంగంలో వీటి పాత్ర పెద్ద ఎత్తున ఉంటుంది. ఆయుధ తయారీలో ఈ లోహాలనే వాడాల్సి ఉంటుంది. మరి అమెరికాలో ఇలాంటి అరుదైన లోహాలుండవా? అని చూస్తే.. ఉంటాయి కానీ.. ఇక్కడి చట్టాలు, ప్రభుత్వ విధానాల కారణంగా తవ్వకాలు కష్టతరం అవుతోంది. ఇదే అదనుగా భావించిన చైనా చెలరేగిపోతోంది. అంత పెద్ద అమెరికాను అన్నిటికీ తనపై ఆధారపడేలా చేసి ఆడిస్తోంది. దీన్నే కట్టడి చేయాలంటారు ట్రంప్. కానీ అది చూస్తే ఏదో ఒక విధంగా సాధ్యం కాని దుస్థితి. ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. ప్రపంచ ఖనిజ ఉత్పత్తిలో.. చైనా ఆధిపత్యానికి గండి కొట్టాలంటే.. గనుల తవ్వకాల్లో ఆదేశ విధానాలను పునః పరిశీలించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ అమెరికా ఎన్నో విషయాల్లో అతి పెద్ద డిపెండెంట్. అక్కడేదీ ఒరిజినల్ అమెరికన్ మేడ్ ఉండదు. పెట్రోల్ నుంచి పిన్నీసు వరకూ ప్రతిదీ ఇతరులపై ఆధారపడక తప్పదు. దీంతో సర్వీస్ సెక్టార్లో భారత్, ప్రొడక్షన్లో చైనాను మించి పోవడం ఈ దేశానికి సాధ్య పడటం లేదు. దానికి తోడు ఇక్కడి ఖనిజ వనరులను తవ్వడానికి అనుమతించదు అమెరికన్ అధికార యంత్రాంగం. యూఎస్ జియోలాజికల్ సర్వే ప్రకారం చైనా ప్రస్తుతం అమెరికా జర్మేనియం అవసరాల్లో 54 శాతం మేర అందిస్తుంది.

# మానవ హక్కుల పరిరక్షణ శిక్షణ కార్యక్రమం విజయవంతం

**ముఖ్య అతిథిగా హాజరైన డా. కొప్పుల విజయ్ కుమార్**







హైదరాబాద్, 18(శ్రీచక్ర): సోసియాల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అబిడ్స్ లో బుధవారం మానవ హక్కుల పరిరక్షణపై మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మన హక్కులు మన బాధ్యత, మన బంగారు భవిష్యత్ కోసం మనకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాలని అని గుర్తు చేశారు. సమాజంలో వరకట్నం అరికటట్టడం, అవినీతి నిరోధకం, బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం, బాల్య వివాహాలు అరికట్టడం, భూ కబ్జాలు అరికట్టడం, వెట్టిచాకిరీ, భానిసత్వం నిర్మూలించడం, గృహ నిర్భంధం నుండి రక్షణ కల్పించడం, జంతు సంరక్షణ మొదలైన అంశాల గురించి అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మానవ హక్కులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాల, కళాశాల, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని హ్యూమన్ రైట్స్ ప్రతినిధులకు సూచించారు. నేటి సమాజంలో మానవ హక్కుల ఉల్లంఘున జరగకుండా ఉండడానికి ఉండేందుకు రక్షణ వలయంగా తాము అండగా ఉంటామన్నారు. ఎవరైనా హక్కులు అడిగే ముందు మొదట తమ భాద్యతలు తెలుసుకోవాలని విజయ్ కుమార్ పేర్కొన్నారు. సమాజంలో వివిధ వర్గాల ప్రజలు వారి నిత్య జీవితంలో మానవ హక్కులపై అవగాహన లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిరక్షించుటలో ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ డా. గంప హన్మ గౌడ్, నేషనల్ చీఫ్ సెక్రటరీ డా. మోహన్ రావు ( రాజు ), సౌత్ ఇండియా చైర్మన్ డా. జూపెల్లి తిరుమల రావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. నవీన్ కుమార్, తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పండారి, రాష్ట్ర కన్వీనర్ గాజుల వేణు కుమార్, హైదరాబాద్ సిటీ వర్కింగ్ కమిటీ చైర్మన్. డా. తుమ్మ శశిధర్, తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం చైర్పర్సన్ పాతూరి నేహా చతుర్వేది, కరీంనగర్ జిల్లా మహిళా విభాగం చైర్మన్ స్వరూప, హైదరాబాద్ సిటీ మహిళా విభాగం ప్రతినిధులు డా. సంధ్య, డా. ధనశ్రీ నాయుడు, పలువురు తెలంగాణా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# త్వరలో 15 వ ఆర్థిక సంఘం నిధులు సర్పంచుల ఖాతాలో జమ

**ఉపాధి హామీ నిధులు రెండు మూడు రోజుల లో జమ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి**



విజయవాడ, జూన్ 18 (శ్రీచక్ర): ఆంధ్ర ప్రదేశ్ పంచాయితీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి. బి. రాజేంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజని కలిసిన పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డిలు వినతిపత్రం అందజేశారు. ఆదేశాల మేరకు ఈ రోజు తాడేపల్లి లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కృష్ణ తేజని కలిసి సర్పంచుల సమస్యలపై చర్చించడం జరిగింది. ముఖ్యంగా గత ఐదు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా దాదాపు రూ1100 కోట్లు గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్లకు, జిల్లా పరిషత్లకు పంపితే ఆ నిధులు నేటి వరకు సర్పంచుల ఖాతాలో జమ కాలేదని కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఇటీవల గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా రోడ్లు మరియు డ్రైయిన్లు వేసినటువంటి వాటికి బిల్లులు చెల్లించలేదని వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుకు సమాధానం గా కమిషనర్ గారు స్పందిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులు తప్పకుండా త్వరలో సర్పంచ్ల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వేసినటువంటి రోడ్లు ,డ్రైన్లకు రెండు మూడు రోజులలో బిల్లులు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.


## పాఠశాల తరగతులు మార్పిడిపై విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన -పాఠశాల ను ఇక్కడే కొనసాగించాలి-ఎంపిటిసి బోయ వెంకటేష్



మంత్రాలయం , జూన్ 18, (శ్రీచక్ర) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయం లోని రామచంద్రనగర్ కాలనీలో ఉన్న పాఠశాలలోని మూడవ తరగతి , నాలుగు వ తరగతి ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులను వేరే పాఠశాలకు మార్చడం సరికాదని పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు, ఎంపిటిసి బోయ వెంకటేష్ లు బుధవారం జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. అంతకు ముందు పాఠశాల లో ఎంపిటిసి బోయ వెంకటేష్ ,విద్యార్థులు తల్లిదండ్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , గత మండల సర్వసభ్య సమావేశంలో పాఠశాల మార్పు చేయరాదని తీర్మానం చేసిన ఎంఈఓ ఖాజ మొహీనీద్దిన్ ఏకపక్ష ధోరణితో పాఠశాలను మార్చడం సరికాదన్నారు. పాఠశాలను ఇక్కడే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడే చదవుతున్న మా పిల్లలను సంతమార్కెట్ లో ఉన్న పాఠశాల పంపిస్తే , మా పిల్లలు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారాని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం పాఠశాలను మార్చేటప్పుడు విద్యా కమిటీ చైర్మన్ , తల్లిదండ్రులకు గాని సమాచారం ఇవ్వకుండా పాఠశాల తరగతులను మార్చడం ఏమిటా అని, ఎంఈఓను నిలదీశారు. విద్యార్థులు తల్లిదండ్రులు , టీడీపీ నాయకులు జాతీయ రహదారిపై మా పాఠశాల మాకే కావాలని ధర్నా నిర్వహించారు. పాఠశాల మార్పు విషయం పై టీడీపీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్రరెడ్డి దృష్టి తీసుకువెళ్తామన్నారు. అనంతరం ఎంఈఓ ఖాజ మొహీనీద్దిన్ మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు నిబంధనల ప్రకారమే పాఠశాల మార్పు చేయడం జరిగిందన్నారు.పాఠశాల మార్పు పై విద్యార్థులు తల్లిదండ్రులు , చైర్మన్ ఒక వినతిపత్రం ఇస్తే పై అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి , సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**1127 మందికి రూ.2.42 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ**
**పంటల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలక పాత్ర**
**80 శాతం సబ్సిడీ తో డ్రోన్ లు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం :జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**





కర్నూలు, జూన్ 18 (శ్రీచక్ర): రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 1127 మంది రైతులకు రూ.2.42 కోట్ల సబ్సిడీతో వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసిన రైతులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంటల ఉత్పాదకతను పెంచడంలో వ్యవసాయ యాంత్రీకరణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వ్యవసాయం లో అభివృద్ధి, రైతులకు సాగు ఖర్చు తగ్గించడం, కార్మిక కొరతను తగ్గించడం వంటి అంశాల్లో యంత్ర పరికరాలు ఉపయోగపడతాయన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 2024 - 2025 ఆర్థిక సంవత్సరం లో సంబంధించి 314 గ్రామాల్లో 1127 మంది చిన్న, సన్న కారు రైతులకు రూ. 2.42 కోట్ల సబ్సిడీ మొత్తంతో వ్యవసాయ పరికరాలను అందచేసిందన్నారు.. బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, రోటవేటర్స్, పవర్ వీడర్స్, బండ్ ఫార్మర్స్ తదితర పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిని వ్యవసాయంలో సమర్థవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు. ఆన్లైన్ లిస్ట్ లో ఉండే పరికరాలే కాకుండా ఇంకా ఇతర పరికరాల అవసరం ఉంటే చెప్పాలని కలెక్టర్ రైతులతో చెప్పారు..అవసరం ఉంటే ఆ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. జిల్లాలో 35 డ్రోన్ ల ఏర్పాటు లక్ష్యంగా ఉందని, ఒకవేళ అంతకంటే ఎక్కువ మంది రైతులు ముందుకు వస్తే, వారితో గ్రూప్స్ ఏర్పాటు చేసి వారి నుండి దరఖాస్తులను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కి సూచించారు. డ్రోన్ స్ప్రేయర్ లను రైతులు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ రైతులకు సూచించారు... డ్రోన్ స్ప్రేయర్ ల ద్వారా రైతులకు చేకూరుతున్న లబ్ధి గురించి ఇతర రైతులలో కూడా అవగాహన కల్పించే విధంగా అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడి ఎవరికి డ్రోన్ స్ప్రేయర్ అవసరం ఉందో తెలుసుకోవాలన్నారు..ఖరీఫ్ ప్రారంభమైంది, వర్షాలు పడుతున్నాయి, పంటలు వేసుకుంటున్నారా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ చేయడం వల్ల చాలా ఉపయోగం ఉంటోందని తెలిపారు. అనంతరం వ్యవసాయ యాంత్రీకరణ కింద 1127 మంది చిన్న, సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను సరఫరా చేసేందుకు ఖర్చు చేసిన 2 కోట్ల 42 లక్షల 30 వేల 310 రూపాయల మెగా చెక్కును కలెక్టర్ రైతులకు అందచేశారు. 2025- 26 సంవత్సరానికి సంబంధించి జిల్లాకు 35 డ్రోన్లను లక్ష్యంగా నిర్ణయించగా 11 డ్రోన్లకు మంజూరు కాగా, దేవనకొండ మండలానికి చెందిన బిస్మిల్లా గ్రూపుకు డ్రోగో కంపెనీకి చెందిన డ్రోన్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. డ్రోన్ ధర 9.8 లక్షలు కాగ, 80% రాయితీపై డ్రోన్ ను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు, డ్రోగో కంపెనీ జి ఎం చాంద్ బాషా, రైతులు పాల్గొన్నారు..

# యోగ ప్రతి మనిషికి ప్రాణ వాయువు

**పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు మంత్రాలయం పుణ్యక్షేత్రంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం**
**పవిత్రమైన మంత్రాలయం పుణ్యక్షేత్రం సన్నిధిలో యోగా చేయడం అదృష్టం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**






మంత్రాలయం, జూన్ 18, (శ్రీచక్ర) :యోగ సాధన అనేది ప్రతి మనిషికి ప్రాణ వాయువు లాంటిదని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు అన్నారు. బుధవారం పవిత్ర తుంగభద్ర నది తీరాన పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం వారి సౌజన్యంతో ఆదోని సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగ మాసోత్సవాల కార్యక్రమాన్ని వారు జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.సందర్భంగా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, పవిత్రమైన మంత్రాలయం సన్నిధిలో యోగా చేయడం ఒక అరుదైన అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవనంలో యోగా ను భాగం చేసుకోవాలన్నారు. మారుతున్న జీవన శైలిలో ఒంటరితనం, ఒత్తిడి, ఎక్కవగా ఉండటం వలన అనారోగ్యం వచ్చే అవకాశాలు ఉంటాయని వాటిని నియంత్రణ చేసేందుకు యోగా మంచి సాధనమన్నారు. అందుకు గాను మనం మన జీవనశైలిలో యోగా ను ఒక అలవాటుగా చేసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో హ్యాపీ లివింగ్ లో భాగంగా యోగా ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొంత సమయాన్ని యోగాకు కేటాయించి ఆరోగ్యమైన జీవితాన్ని జీవించాలని కోరారు.మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్ర తీర్థులు మాట్లాడుతూ, యోగా యావత్ మానవాళికి సంబంధించిన పక్రియ అన్నారు. ప్రతి ఒక్క జీవి ఆయుషు నియంత్రించుకోవడానికి యోగా అవసరం అవుతుందని, కొన్ని వేల వందల సంవత్సరాల క్రితం ఋషులు, మునులు ఆచరణ చేయడం ద్వారా ఆయుషును పెంచుకున్నారన్నారు.వారి ఆచరణలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొని ప్రతి ఒక్క మానవాళి జీవితా ఆరోగ్య ఆయుషును పెంపొందించడం కొరకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భారతదేశ సంస్కృతిని విశ్వప్రపంచానికి తీసుకెళుతున్న గొప్ప కార్యక్రమం యోగా కార్యక్రమం అన్నారు. యోగా చేయడం ద్వారా శరీరాన్ని, శ్వాసని, అవయవాలను, మనసును ఆరోగ్యవంతంగా ఉంచుకోవచ్చునన్నారు. ప్రజలందరూ యోగా కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమం అనంతరం ఆయుష్ డాక్టర్స్ ప్రసాద్, మునిస్వామి, సెట్కూరు, సీఈవో వేణుగోపాల్, యోగా మాస్టర్స్ కు ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో మంత్రాలయం మఠం మేనేజర్ శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, సెట్కూరు సీఈవో వేణుగోపాల్, మంత్రాలయం టిడిపి ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
గురువారం జూన్ 19 2025

## కర్నూలు క్రీడల అధికారికి సమాచార హక్కు చట్టం కమిషన్ నోటీసులు




కర్నూలు స్పోర్ట్స్, జూన్ 18 (శ్రీచక్ర) : కర్నూల్ జిల్లా క్రీడల అధికారికి సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వనందుకు రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ క్రీడల అధికారి భూపతి రావు కు నోటీసులు జారీ చేసింది. కర్నూలు స్టేడియంలోని క్రీడా శిక్షణ, వాటి ఆదాయాలు, ఆడిట్ రిపోర్ట్, రసీదులు వాటి నిర్వహణ పై సునిల్ కుమార్ సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా ఆ శాఖ నిర్లక్ష్యం వల్ల సకాలంలో సమాచారం ఇవ్వని కారణంగా సునీల్ కుమార్ రెండో అప్పీల్ గా రాష్ట్ర క్రీడా శాఖ ను సమాచారం ఇవ్వాలని కోరగా వారు కూడా సమాచారం ఇవ్వలేదు. ఇందుకు గాను ఆయన ఏప్రిల్ నెలలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషన్ ను ఆశ్రయించారు. రెండు మసాల అనంతరం రాష్ట్ర సమాచార కమిషన్ నుండి కర్నూలు జిల్లా క్రీడల అధికారికి నోటీసీలు అందాయి. ఈ 19వ తేదీన గురువారం ఉదయం మంగళగిరి లోని రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ముందు హియరింగ్ కు హాజరు కావాలని ఆదేశాలు అందాయి.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



మంత్రాలయం , జూన్ , 18, (శ్రీచక్ర) :నియోజకవర్గ కేంద్రమైన మంత్రా లయంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని 10 వ తరగతి విద్యార్థులకు ఎంఈఓలు ఖాజ మొహీనీద్దిన్ , రాఘన్న, ప్రధానోపాధ్యాయులు హంపయ్య , స్కూల్ చైర్మన్ నరసింహులు , ఎంపిటిసి బోయ వెంకటేష్ చేతుల మీద గా పాఠ్యపుస్తకాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ , ఎంపిటిసి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. విద్యార్థులు బాగా చదవి గ్రామానికి , ఉపాధ్యాయులు , ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రెడ్డి ,బంగారు నరసింహాశివ రాఘవేంద్ర , ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

### వామపక్షాల ర్యాలీ

కాకినాడ,పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మారణకాండ ఆపాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల దేశవ్యాప్త పిలుపు లో భాగంగా మంగళవారం సాయంత్రం కాకినాడ నగరంలో పాలస్తీనా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా క్రొవ్వొత్తులు వెలిగించి ప్రపంచ వర్ధిల్లాలని నినదించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, సిపిఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జె. వెంకటేశ్వర్లు, సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు ఏగుపాటి అర్జునరావు లు మాట్లాడుతూ 700 రోజు లుగా పాలస్తీనా పై ఇజ్రాయిల్ దారుణ మారణకాండ సాగిస్తుందన్నారు. ఇప్పటివరకు సుమారు 52,000 మంది మరణించారని వారిలో పిల్లలు, మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనా లో జాతి హననం జరుగుతుందన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆయుధ వ్యాపార ప్రయోజనాల కోసం యుద్ధాన్ని రగిలిస్తోందన్నారు. గత చాలా కాలంగా భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా నిలబడిందన్నారు. అయితే మోడీ అధికారం చేపట్టిన తర్వాత ఇజ్రాయిల్ పర్యటించిన తొలి భారత ప్రధానిగా నిలవడమే కాకుండా అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మన దేశాన్ని మార్చేస్తున్నారని విమర్శించారు...

## ఆత్మసాక్షాత్కారానికి తపస్సే సాధనం

### ఘనంగా ప్రారంభమైన శ్రీ రాజయోగానంద స్వామి ఆరాధనా మహోత్సవాలు





ఆస్పరి, జూన్ 18(శ్రీచక్ర): ఆత్మసాక్షాత్కారానికి తపస్సే సాధనమని, బ్రహ్మ జిజ్ఞాసయే మోక్షానికి కారణమని చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శ్రీ శివ రామానందాశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానందగిరి స్వామిజీ అన్నారు. ఆస్పరి మండలం, జోహరాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రాజయోగానంద స్వామి వారి 43వ ఆరాధనా మహోత్సవాల్లో భాగంగా మూడు రోజుల వేదాంత సభలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలకు అనేక జిల్లాల నుండి వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు పాల్గొని అనుగ్రహ భాషను చేశారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు శ్రీ కరి బసవ రాజేంద్ర మహాస్వామి వారు, మహానంది శ్రీ శంకరనంద స్వామి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ నిత్యానంద భారతి స్వామి, మడకశిర రాధాకృష్ణ గీతా ఆశ్రమం నిర్వాహకులు శ్రీ శివానంద స్వామి, రాయదుర్గం శ్రీ రాజ విద్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి, విశాఖపట్నం అనాదీశ్వరాశ్రమం నిర్వాహకురాలు స్వామిని శివానంద మాతాజీ మొదటిరోజు బ్రహ్మసూత్రాలపై విశిష్ట ప్రవచనం అందించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గోపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీనివాసాచార్యులు, వివిధ ప్రాంతాల నుండి ఆశ్రమ శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలు సమాజంలో ఓ భాగం : డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు స్పోర్ట్స్, జూన్ 18 (శ్రీచక్ర) : క్రీడలు సమాజంలో ఓ భాగమని డాక్టర్. శంకర్ శర్మ పేర్కొన్నారు. స్థానిక అవుట్ డోర్ స్టేడియంలో ఒలంపిక్ డే సందర్భంగా నిర్వహించిన హాకీ, జూడో పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు కొత్తగా స్నేహితులు ఏర్పడుతారని తెలిపారు. హాకీ క్రీడకు ధ్యాన్ చేంద్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చారన్నారు. భారత దేశ జాతీయ క్రీడ అయిన హాకీ ని విద్యార్థులు ఎంచుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎమ్మార్వోకి వినతి పత్రం





వెల్దుర్తి, జూన్ 18 (శ్రీ చక్ర): వెల్దుర్తి ప్రాజెక్టు నందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ గారి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు చాందిని మరియు నియోజకవర్గ అధ్యక్షులు సుజాత సంధ్య ఎమ్మార్వో ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ అస్లాం గారికి అంగన్వాడి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం అయినది.... ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ గారు మాట్లాడుతూ గత 50 సంవత్సరముల నుండి శాఖ ప్రారంభమైనది... 40 సంవత్సరాల నుండి అతి తక్కువ గౌరవ వేతనంతో గ్రామీణ పట్టణ పేద నిరుపేద కుటుంబాలలోని గర్భవతులు బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు నిత్యం సేవలు అందిస్తూ పనిచేస్తున్నాము.. కూటమి గవర్నమెంట్ ఎలక్షన్ కంటే ముందు అంగన్వాడి వర్కర్లు మినీ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని మేము చేసిన 42 రోజుల సమ్మె సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది ప్రభుత్వము వచ్చి సంవత్సరం అయినప్పటికీ ఎలాంటి సమస్యలు పరిష్కరించకపోగా తల్లికి వందనం పథకం టీచర్స్ హెల్పర్స్ మినీ వర్కర్లకు వేయలేదు...అలాగే ప్రజా సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగి అను నమోదును చేశారు.. వర్కర్ కి 11,500 హెల్పర్ కి 7000 రూపాయలు మినీ వర్కర్ కి 7000 రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉ ద్యోగి అని నమోదు చేయించడం ఎంత మాత్రం సమంజసం అని కూటమి ప్రభుత్వం ఒకసారి పునరాలోచించాలని తక్షణమే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగి అను నమోదును తొలగించాలని తల్లికి వందనం వెంటనే అమలు చేయాలని తెలియజేసారు...అలాగే ఈ మధ్యకాలం లో పోషన్ ట్రాకర్ ఆప్ లో ఈ కేవైసీ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా హక్కుదారులకు స్టాక్ ఇవ్వాలని జత చేయడం జరిగింది.. ఈ యాప్ లో ఈ కేవైసీ ద్వారా చేయడం అంగన్వాడీలకు చాలా కష్టంతో కూడిన పని ఇప్పటికే గ్రామాల్లో అంగన్వాడీలు ఈ సమస్యని చాలా సందర్భాల్లో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దయచేసి పో షణ్ ట్రాక్టర్ యాప్ లో ఈ కేవైసీ మరియు ఎఫ్ ఆర్ ఎస్ ను వెంటనే తొలగించాలని తెలియజేయడం జరిగింది తక్షణమే ఆప్స్ అన్నింటిని సవరించి ఒకే ఆప్ గా చేయాలని తెలియజేయడం జరిగింది ప్రభుత్వం నుండి అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని అంగన్వాడీ వర్కర్స్ కు వర్తింపచేయాలని లేనిపక్షంలో తీవ్రతరమైన ఉద్యమం చేయాల్సి వస్తుంది అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతినెల రెండవ తేదీ వేతనాలు మరియు బిల్స్ వెంటనే అమలు చేయాలని తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాధవ స్వామి మరియు అంగన్వాడీ టీచర్లు వెల్దుర్తి మండలం క్రిష్ణగిరి మండలం టీచర్స్.విజయలక్ష్మి .రేణుక. ఈదమ్మా .వరలక్ష్మి లక్ష్మి కిషోర్ షాహిదా.రజని.గంగ .సుమలత సెమినా.శిరీష.తదితరులు అంగన్వాడి సిబ్బంది పాల్గొనడం అయినది...

## ఎస్సీ కాలనీ లో ఎంపీపీ స్కూల్ విద్యార్థులను యధాతతంగా కొనసాగించాలని

### ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ డిమాండ్.,





వెల్దుర్తి ,జూన్ 18 (శ్రీ చక్ర): వెల్దుర్తి మండలం గోవర్ధనగిరి గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్లో ఉన్న మూడు,నాలుగు,ఐదు తరగతి విద్యార్థులను వేరే పాఠశాలకు పంపడాన్ని, వ్యతిరేకిస్తున్నామని ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ అన్నారు, వెల్దుర్తి ఎంఈఓ ఆఫీస్ ముందర గోవర్ధనగిరి గ్రామ దళిత కుటుంబాలతో పాటు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులను వేరే స్కూలుకు బదిలీ చేయడాన్ని,నిరసిస్తూ ఆందోళన చేసిన అనంతరం ఎంఈఓ 2, రమేష్ గారికి వినతి పత్రం అందజేసిన ,అనంతరం ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ గోవర్ధనగిరి గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ మూడు నాలుగు ఐదు తరగతులకు చెందిన విద్యార్థులు ఇక్కడ పాఠశాల నుండి వేరే పాఠశాలకు బదిలీ చేస్తే ప్రస్తుతం ఎస్సీ కాలనీలో ఉన్న పాఠశాలలో ఒకటి రెండు తరగతుల విద్యార్థులు మాత్రమే ఉ ంటారని,వీరి సంఖ్య సుమారు 20 మందికి పైగా ఉన్నారని భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య స్కూల్లో తగ్గితే ఎస్సీ కాలనీలో ఉన్న స్కూలు తీసివేస్తారేమో అన్న ,భయం గ్రామానికి చెందిన ఎస్సీలలో ఉందని,ప్రస్తుతం స్కూల్లో ఉ న్న విద్యార్థులను బదిలీ చేయడం విషయమై స్కూల్ కమిటీకి గాని,గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు కానీ, కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియదని,ఈ విషయంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి భవిష్యత్తులో స్కూలులో ఉన్న అన్ని తరగతులు అలాగే ఉండాలంటే ,ఒకటి నుంచి ఐదు తరగతులకు చెందిన విద్యార్థులను గతంలో ఉన్న మాదిరిగానే యధాతథంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు, పైగా ఎస్సీ కాలనీ విద్యార్థులు ప్రస్తుతం బదిలీ చేసిన స్కూల్ కి వెళ్లాలంటే కొన్ని సామాజిక సమస్యలతో పాటు కొన్ని ఇబ్బందులు ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అలా కాకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి ఇలాగే కొనసాగిస్తే భవిష్యత్తులో స్కూలు లో ఒకటి నుండి ఐదు తరగతుల వరకు నిలబెట్టుకోవడానికి గ్రామానికి చెందిన ఎస్సీలతో కలిసి,ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టైలర్ రాముడు, మరియు గోవర్ధనగిరి గ్రామ నాయకులు మద్దిలేటి,చిన్న కిష్టన్న,అయ్యన్న,రంగస్వామి, చిన్న మద్దిలేటి, నాయకులు ఎల్లకృష్ణ, టైలర్ కృష్ణ, పుల్లయ్య, మధు, పెద్ద హనుమంతు, తిరుపాలు, ఎర్రన్న, అయ్యన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## ద్విచక్ర వాహనాలు దొంగలించే నిందితుడు అరెస్టు

కర్నూలు , జూన్ 18 (శ్రీచక్ర): లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు దొంగలించిన నిందితున్ని గోనెగండ్ల పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సంధర్బంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో నిందితుని వివరాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కర్నూలు, ఎమ్మిగనూరు , గోనెగండ్ల ప్రాంతాలలో బైక్ లు దొంగలిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయన్నారు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి ముద్దాయిని పట్టుకోవడాని చర్యలు చేపట్టామన్నారు. గోనెగండ్ల మండలంకు చెందిన కుర్వ వెంకటేష్ నుండి 30 బైక్ లు రికవరీ చేయడం జరిగిందన్నారు. కర్నూలు, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, దేవనకొండ , కోడుమూరు , ఓర్వకల్లు తదితర ప్రాంతాలలో 30 ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు ఒప్పుకున్నాడన్నారు.ఆ బైక్ చాస్ నెంబర్ ద్వారా బైక్ లకు సంబంధించిన ఓనర్లకు బైక్ లు అప్పగిస్తామన్నారు. మరో ఇద్దరు బైక్ నిందితులు ఉన్నట్లు తెలిసింది, వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. మరిన్ని బైక్ లను కూడా రికవరి చేస్తామన్నారు. చోరి చేసిన బైక్ లను జొన్నగిరి ప్రాంతాలలో పొలాల పనులు చేసుకునే రైతులకు అమ్మివేశాడన్నారు. పొలలాకు వెళ్లే రైతులకు రూ. 4 వేలు, 5 వేలకు ఇద్దరికి అమ్మివేశాడన్నారు. పార్కింగ్ చేసిన వాహనాలను అప్పటికప్పుడు దొంగలించడం, వెంటనే అమ్మి వేయడం చేసేవాడన్నారు. పోలీసుల తనిఖీల్లో దొంగలించిన వాహనాలు బయట పడ్డాయన్నారు. 28 బీట్స్ ను అన్నింటిని ఈ – బీట్స్ గా

**రూ. 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
**సిసికెమెరాల సహాయంతో ఈ కేసును సులువుగా చేధించాం**
**గస్తీలు పెంచి పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తాం : జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

చేశామన్నారు. గస్తీలు పెంచి పటిష్ట నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో మూడు న్నర నెలల్లోనే దాదాపు 5 వేల సిసిటివి కెమెరాలను ప్రజల సహాకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఆ సిసి కెమెరాల సహాయంతో ఈ కేసును సులువుగా చేధించడానికి వీలయిందన్నారు. కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు పట్టణాలలో కూడా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మరియు ఎం పి నిధులు, మున్సిపల్ నిధులతో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఎక్కడైనా వాట్సాప్, టెలి గ్రాం గ్రూపులలో ఏపీకే ఫైల్స్ వస్తే వాటిని క్లిక్ చేయకూడదు, ఒపెన్ చేయకూడదన్నారు. మీడియా వారు కూడా సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ముద్దాయి వివరాలు కురువ వెంకటేష్, వయస్సు:20 సంవత్సరాలు, తండ్రి పేరు:కురువ బజారీ, పెద్దమర్రివీడు గ్రామం, గోనెగండ్ల మండలం. నిందితుని నుండి స్వాధీనం చేసుకొన్నవి రూ. 35 లక్షల విలువ చేసే 30 ద్విచక్ర వాహనాలు. జిల్లా ఎస్పీ ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డీఎస్పీ ఉపేంద్ర బాబు ఆధ్వర్యంలో గోనెగండ్ల సీఐ ఓ. విజయ భాస్కర్, సిబ్బంది బృందంగా ఏర్పడి బుధవారం ఉదయం 6 గంటలకు రాబడిన సమాచారం





మేరకు గోనెగండ్ల గ్రామం ఊరి బయట పెద్దమర్రివీడు గ్రామం రోడ్డులో గల సు0కులమ్మ గుడి వద్ద ద్విచక్ర వాహనాలు దొంగిలించిన ముద్దాయిని అరెస్ట్ చేశారు. నిందితుని నేపథ్యం నిందితుడు కూలీ పనులు చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇతనికి మద్యం, తదితర చెడు అలవాట్లు ఉండటంతో కూలి పనుల నుండి వచ్చే ఆదాయం ఖర్చులకు మరియు కుటుంబ పోషణకు సరిపోయేది కాదు. ఎలాగైనా సులువుగా డబ్బులు సంపదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో మోటార్ బైక్ లను దొంగిలించడము చాల సులభమని చెప్పుకోచ్చాడు. బస్టాండ్లు మరియు ఇళ్ల ముందర పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేసుకున్నాడు. నకిలీ తాళాల సహాయంతో ద్విచక్ర వాహనాలను అపహరించడం మొదలు పెట్టాడు. వీటన్నింటినీ గోనెగండ్ల మండలం పెద్దమర్రివీడు గ్రామంలో తన పాత ఇంటిలో దాచిపెట్టాడు. నగదు రివార్డులతో అభినందించిన ద్విచక్ర వాహనాల దొంగను అరెస్టు చేయడంలో కృషి చేసిన గోనెగండ్ల సి.ఐ విజయ భాస్కర్ మరియు హెచ్ సి ఎస్ . తేజేశ్వర కుమార్, దేవరాజు పీసీలు .రాజు, లక్ష్మీకాంత్, వీరేష్ గౌడ్, బ్రహ్మయ్య , శ్రీనివాసులు, రమేష్ లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నగదు రివార్డులు అందజేసి అభిన0దించారు.

# నిబంధనలు అతిక్రమించిన భవనాన్ని పడగొట్టిన ప్లానింగ్ అధికారులు





తిరుపతి,జూన్17(శ్రీచక్ర)నిబంధనలు అతిక్రమించి అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాన్ని బుధవారం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పడగొట్టారు. నగరంలోని ఎర్రమిట్ట రాయల్ నగర్ నందు 30 అంకణాల స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశాల మేరకు డీసీపీ ఖాన్ ఆధ్వర్యంలో ప్లానింగ్ అధికారులు, సిబ్బంది నిర్మాణాలను తొలగించారు. మూడు అంతస్తులకు అనుమతిఉండగాఅదనంగారెండుఅంతస్తులునిర్మించడంతోఅదనపు నిర్మాణాలను బుధవారం తొలగించటం ప్రారంభించారు.గురువారం సాయంత్రానికి మూడు అంతస్తులను తొలగిస్తామని అధికారులు తెలిపారు. నగరంలో అనుమతి,ప్లాన్ లేకుండా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఏసిపి మూర్తి,ప్లానింగ్ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

# రవాణా శాఖ దాడులు స్కూల్ బస్సుల స్వాధీనం



తిరుపతి,జూన్17(శ్రీచక్ర): జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ నాలుగు బృందాలుగా పాఠశాల మరియు కళాశాల బస్సులపై తనిఖీలు నిర్వహించడం జరిగింది.పాఠశాలలు పునః ప్రారంభమైన సందర్భంలో విద్యార్థులప్రయాణం సురక్షితంగా ఉండాలని వాహన సామర్థ్య ధ్రువీకరణ పత్రం ( ఎఫ్.సి.) లేని బస్సులను నడప రాదని ఇదివరకే రవాణాశాఖాధికారి స్కూల్ మరియు పాఠశాల యాజమాన్యాలను హెచ్చరించారు. మోటార్ వాహనాల నియమ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 15 పాఠశాల బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగిందిఇందులో పర్మిట్ లేకుండా రెండు వాహనములు ,సామర్థ్య ధ్రువీకరణ అనుమతి పత్రం ( ఫిట్నెస్ సర్టిఫికెట్) లేకుండా నాలుగు మరియు త్రైమాసిక పన్ను చెల్లించని వాహనాలు నాలుగు అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వాహనం ఒకటి ఉండటం పట్ల రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలను ముమ్మరంగా చేయాలని చేయించారు. మోటార్ వాహనాల రూల్ 185 (జి) ప్రకారము వాహన యాజమాన్యం మరియు డ్రైవర్లు విధిగా అన్ని నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. పేరెంట్స్ కమిటీ,స్కూల్ యాజమాన్య కమిటీ సమన్వయంతో కలిసి విద్యార్థుల భద్రతకు భవిష్యత్తుకు ఎలాంటి భంగం కలగకుండా చేయాలని రవాణా శాఖ అధికారి కోరడం జరిగింది.ఈ తనిఖీలు కరకంబాడి సర్కిల్, రామాంజపల్లి జంక్షన్, రేణిగుంట రోడ్డు మరియు తిరుచానూరు రోడ్డు యందు నిర్వహించారు.ఈ తనిఖీలలో మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు,శ్రీమతి అతికా నాజ్, మోహన్ కుమార్,ఆంజనేయ ప్రసాద్ మరియు రమణ నాయక్ పాల్గొన్నారు. అన్ని పాఠశాల మరియు కళాశాలల వాహనాల అపరాధ రుసుము రెండు లక్షల రూపాయలు విధించడం జరిగింది.అగ్నిమాపక నియంత్ర పరికరము లేని మూడు బస్సులపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేయడం జరిగింది.

# పేదల సంక్షేమం, భారత దేశ గౌరవం నిలబెడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పాలన

## వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ చేయించిన బీజేపీ నాయకుడు డాక్టర్ చంద్రప్ప





శ్రీచక్ర,సత్యవేడు,జూన్17 వికసిత్ భారత్ కి అమృతకాలం అని పేదల సంక్షేమం భారత దేశం గౌరవం నిలబెడుతూ ప్రధాని పాలన కొనసాగుతుందని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప అన్నారు. బుధవారం సత్యవేడు లోని ఎస్ జి ఓ భవనంలో బీజేపీ మండల అధ్యక్షులు బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.సత్యవేడు మునిక్రిష్ణయ్య ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు డాక్టర్ చంద్రప్ప ను గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల సంక్షేమం ప్రధాన ధ్యేయంగా పాలన సాగుతుంది అని అన్నారు.ఆర్థిక రంగంలో 4వ స్థానానికి ప్రధాని మోదీ తీసుకొచ్చారని తెలిపారు.సేవా,సంక్షేమ కార్యక్రమాలతో ఆత్మ నిర్భర్ భారత్ గా మోదీ పరిపాలిస్తున్నారని,జలజీవన్, ఆయుష్మాన్ భారత్, ఇలా అనేక కేంద్ర పథకాలతో పేదలకి మంచి చేస్తున్నారని చెప్పారు.పర్యావరణాన్ని కాపాడటంలో గత ప్రభుత్వాలకి భిన్నంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు.ఆపరేషన్ సింధూర్ తో రక్షణ రంగంలో ఎంత ప్రగతి సాధించామో ప్రపంచ దేశాలకి చాటి చెప్పామని అన్నారు. మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా లో భాగంగా రక్షణ రంగంలో కావలసిన పరికరాలని మనం సమకూర్చుకున్నామ న్నారు.చినాబ్ నది పై సాంకేతిక పరిజ్ఞానం తో వంతెన నిర్మాణం చేపట్టడం జరిగిందని,మోదీ పాలనలో ఆర్థిక వ్యవస్థ రాబోయే రోజుల్లో 3వ స్థానానికి రానుందని విశ్వాసం వ్యక్తం చేశారు.నారీ వ్యవస్థలో మహిళలకి,మైనారిటీ మహిళలకి, సముచిత స్థానాన్ని కల్పించారని అన్నారు.ఆపరేషన్ సింధూర్ లో ఇద్దరు మహిళలు నాయకత్వం వహించారని,సుదీర్ఘ కాలం తరువాత జనగణన కి గెజిట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ప్రపంచం దేశాలకి భారత దేశాన్ని విశ్వ గురు దేశంగా చూపించేలా మోదీ చేసారని అన్నారు.యోగా దినోత్సవాన్ని ప్రపంచ దేశాలు భారత దేశం వైపు చూసేలా మోదీ చేసారని,ప్రపంచ రికార్డ్ లో అరుదైన రికార్డు సొంతం చేసుకునేలా మోదీ ప్రణాళికలు చేసారని ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఎక్కువ సంఖ్యలో యోగా చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రజలందరూ యోగా లో భాగస్వామ్యం అవ్వాలని బీజేపీ పిలుపినిస్తుందని అన్నారు. డబల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్ బాగుంటుందని ప్రజలు మంచి విజయాన్ని అందించారని,అదే దిశగా పోలవరం,విశాఖ ఉక్కు కాపాడటం,రైల్వే జోన్,రాజధాని అమరావతి కి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని,కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతుందని చెప్పారు.ప్రధాని మోదీ పాలన ఒక సువర్ణ అధ్యాయంగా చెప్పుకోవచ్చుని ఆయన అన్నారు.వికసిత్ భారత కరపత్రాలను పంపిణీ చేశారు.సత్యవేడుకు విచ్చేసిన చంద్రప్ప ను బీసీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం రాష్ట్ర కో కన్వీనర్ జక్కుల శివానందం సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే బి గురుదేవ్,డీవీఎస్ మెంబెర్ గుత్తి త్యాగరాజు,జి ఎస్ నరేంద్ర రెడ్డి,గిరిధర్,పార్ధసారథి,భువనేశ్ కుమార్,మహిళలు,బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

# కక్షిదారులు జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియం చేసుకోండి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది





కర్నూలు లీగల్, జూన్18(శ్రీచక్ర): కక్షిధారులు జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి అన్నారు. స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో బీమా కంపెనీ, న్యాయవాదులు, పోలీసు అధికారులు, బ్యాంక్, మున్సిపల్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారులతో జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ ఉన్న రాజీ కాదగిన కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు మరియు మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్ ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశమును కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించు కోవాలని కోరారు. కోర్టు మానిటరింగ్ పోలీసు లను కోర్టులలో ఉన్న కేసులను మానిటరింగ్ చేసుకొని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ అక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, కర్నూలు, నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సుపరింటెండెంట్స్ రామకృష్ణారెడ్డి, రాముడు, న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, కర్నూలు మరియు నంద్యాల జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నేడు 5 వేల మందితో భీమవరం డిఎన్ ఆర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహించే మెగా యోగ ప్రదర్శన విజయవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**మెగా యోగ ప్రదర్శన లో పాల్గొననున్న అథ్లెటిక్స్, స్పోర్ట్స్ గ్రూప్స్, యూత్ గ్రూప్స్, కళాశాల, పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు**

**యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణలో భాగంగా గురువారం నిర్వహించే మెగా యోగ ప్రదర్శన రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థాయిలో ఉంచేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలి... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం జూన్ 18 (శ్రీ చక్ర )యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్ “అథ్లెటిక్స్, స్పోర్ట్స్ గ్రూప్స్, యూత్ గ్రూప్స్” తో నిర్వహించే మెగా యోగ ప్రదర్శన విజవంతం చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులు ఆదేశించారు.ఈ జూన్ 19న అనగా గురువారం డిఎన్ఆర్ కళాశాల గ్రౌండ్లో నిర్వహించే మెగా యోగ ప్రదర్శన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం జిల్లా అధికారులు, కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ కార్యక్రమం చేపట్టిన జిల్లా యంత్రాంగం విజయవంతం చేస్తుందనే నమ్మకం, మంచి పేరు మన జిల్లాకు ఉందని కావున గురువారం నిర్వహించే మెగా యోగా కార్యక్రమాన్ని అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాకు చెందిన కేంద్ర మంత్రివర్యులు, రాష్ట్ర మంత్రివర్యులు, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, ప్రముఖులు యోగా ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న దృష్ట్యా ఎక్కడ ఎటువంటి లోపం లేకుండా అన్ని ఏర్పాట్లు శ్రద్ధతో చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ యోగ ప్రదర్శన కార్యక్రమం గురువారం ఉదయం 6.00 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఆయా కళాశాలల, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఆ సమయానికి హాజరయ్యేలా ఆయా యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ యోగాబ్యాసనా కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా వైట్ టీ షర్ట్ గాని లేదా లైట్ కలర్ టీ షర్ట్ గాని ధరించి రావాలన్నారు. కళాశాల, పాఠశాలల యూనిఫాం ధరించరాదన్నారు. దీనికి సంబంధించి ఆ యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ యోగా ప్రదర్శన లైవ్ టెలికాస్ట్ జరుగుచున్నందున రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులు తిలకిస్తారని కావున ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యోగా ప్రదర్శనకు హాజరయ్యే కళాశాల పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా మార్కింగ్ ప్రదేశాలను కేటాయించడం జరిగిందని ఆయా మార్కింగ్ ప్రదేశాల్లో ఆసీనులై క్రమశిక్షణతో యోగ కార్యక్రమంలో పాల్గొనేందుకు యాజమాన్యాలు సహకరించాలని కోరారు. ఈ యోగా కార్యక్రమానికి వివిధ కళాశాల పాఠశాలల నుండి బస్సులలో వస్తున్న దృష్ట్యా డిఎన్ఆర్ కళాశాల వద్ద బస్సుల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఒక్కసారిగా కళాశాలల, పాఠశాల విద్యార్థులు గ్రౌండ్ లోకి ఎంట్రీ సమయంలో ఎటువంటి కన్ఫ్యూజన్ లేకుండా చేరుకునేందుకు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.యోగ ప్రదర్శన వద్ద సురక్షితమైన త్రాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసి సైన్ బోర్డులు పెట్టాలన్నారు. యోగ ప్రదర్శన హాజరయ్యే వారందరికీ అల్పాహారం ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ మెగా యోగ ప్రదర్శన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ నాగరాణి చదలవాడ నాగరాణి కోరారు.. ఈ గూగుల్ మీట్లో జిల్లా జాయిం ట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఇ.నారాయణ, డి ఆర్ డి ఏ పిడి సిహెచ్ వేణుగోపాల్, డి ఎం అండ్ హెచ్ ఓ జి. గీతాబాయి, డిటిఓ ఉమామహేశ్వరరావు వివిధ శాఖల అధికారులు, అదేవిధంగా ఎస్ఆర్ కెఆర్ ఇంజనీరింగ్ కళాశాల, విష్ణు ఇంజనీరింగ్ కళాశాల, భారత్ విద్యా భవన్, నారాయణ జూనియర్ కళాశాల, చైతన్య, ఆదిత్య, భాష్యం విద్యాసంస్థల ఇతర విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతులకు పంట సాగులో లబ్ధిని చేకూర్చేందుకు ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుంది..

**క్రిసాన్ డోన్స్ 80% సబ్సిడీపై జిల్లాలో40 గ్రూపులకు రూ.3.14 కోట్లు విడుదల..**

**709 సన్న, చిన్న కారు రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పరికరాలు రాయితీపై సరఫరాకు రూ.3.84 కోట్లు విడుదల..**




భీమవరం జూన్ 18( శ్రీ చక్ర )ప్రపంచ నాగరికత వ్యవసాయంతోనే ప్రారంభమైందని, వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించి అధిక లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన “వ్యవసాయ యంత్ర పరికరాలు రాయితీపై పంపిణీ” సబ్సిడీ విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచ నాగరికత వ్యవసాయంతోనే ప్రారంభమైందని, రైతులు చేతుల మీదుగా ప్రతి పౌరునికి ఆహారాన్ని అందిస్తున్నారన్నారు. ఒకనాడు ఆహార కొరత స్థాయి నుండి రైతులు విప్లవాత్మకమైన సాగు ద్వారా మిగులు ధాన్యాలను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నారన్నారు. దీనికి కృషి చేసిన ప్రతి ఒక్క రైతుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నూతన సాంకేతికతను రైతులు అందిపుచ్చుకోవాలని, అలాగే డ్రోన్లను విరివిగా వాడాలని సూచించారు. డ్రోన్లు కలిగిన రైతులకు ప్రజలు, రైతులు సహకరించి ప్రయోజనాన్ని చేకూర్చాలన్నారు. జిల్లాకు కిసాన్ డ్రోన్స్ పేరిట గ్రూపులకు 80 శాతం సబ్సిడీతో 40 డ్రోన్స్ లక్ష్యంగా నిర్ణయించగా, లక్ష్యానికి మించి 41 డ్రోన్లను కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే 15 డ్రోన్స్ ను రైతులకు అందజేయడంతో పాటు సబ్సిడీ మొత్తాన్ని కూడా రైతులు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రానున్న 15 రోజుల్లో మిగతా డ్రోన్లు కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. జూలై 15 లోపుగా ఎన్ని డ్రోన్లు





కావలసిన రైతులకు సబ్సిడీపై అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే 2024 – 25 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 709 మంది సన్న, చిన్న కారు రైతులకు రూ.8.99 కోట్ల విలువ కలిగిన వ్యక్తిగత యంత్ర పరికరాలను రూ.3.84 కోట్ల. రాయితీపై పంపిణీ చేయడం జరిగిందన్నారు. వీటిలో 83 “ట్రాక్టర్ తో నడిచే యంత్ర పరికరాలు, 54 రోటవేటర్లు, 157 బాటరీ స్ప్రేయర్లు,78 పవర్ స్ప్రేయర్లు, 4 పవర్ వీడర్లు, 4 బ్రష్ కట్టర్లు, 329 పవర్ టిల్లర్లు ఉన్నాయని, వీటిని రైతులు ఇంటి వద్దనే అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలు రైతులను యంత్ర సామాగ్రిని అందచేయడంపై ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో వ్యవసాయ పరికరాలు గ్రూపు సభ్యులకు మాత్రమే ఇచ్చేవారని, ఇప్పుడు వ్యక్తిగతంగా ఇవ్వడం చాలా ప్రయోజనకరంగా ఉందన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ కి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేసిన వ్యవసాయ పరికరాలను కచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. యంత్ర పరికరాల వినియోగంతో ఉత్పత్తి పెరగడంతో పాటు ఖర్చు తగ్గుతుందని, ఆదాయం పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు మురళీకృష్ణ, కే శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, అనిల్ కుమారి, రమేష్, రాఘవేంద్రరావు, ఏవో రాధిక ప్రియదర్శిని, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తర్లంపూడిలో మోడీ సుపరిపాలనపై బిజెపి శ్రేణులు ప్రచారం.



కాజులూరు, జూన్ 18(శ్రీచక్ర)కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో మోడీ 11 సంవత్సరాలు సుపరిపాలన ద్వారా దేశ ప్రజలకు అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలుపై కాజులూరు బిజెపి శ్రేణులు ప్రచారం కొనసాగించారు.ఈమేరకు బుదవారం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు , జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో నరేంద్ర మోదీ సేవ సుపరిపాలన అమృతకాలం గురించి, వివరాలు తెలియజేస్తూ ప్రజల దగ్గరనుండి ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరిగింది, ప్రజలు కూడా స్పందించి, నరేంద్ర మోడీ ఇస్తున్న ఉచిత గ్యాస్ కనెక్షన్ , కిసాన్ సన్మానిధి ద్వారా రెండు వేల రూపాయలు చొప్పున 6000 రైతులకు వేస్తున్నవి ఇలా నరేంద్ర మోదీ ఇస్తున్న పథకాలు ద్వారా మా అందరికీ మేలు జరుగుతుందని మహిళలు రైతులు వర్షం వ్యక్తం చేస్తూ వారి మోమూల్లో ఆనందాలు వెలుగొందు తున్నాయని కాజులూరు మండలం పూర్వపు అధ్యక్షులు జిల్లా కోకన్వీనర్ సాలార్ వీరబాబు అన్నారు .ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ డా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ కార్యక్రమ జిల్లా కో కన్వీనర్ సలాది వీరబాబు, నరాల దుర్గా ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి రామకృష్ణ, కార్యకర్తలు మహిళలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరగనున్న రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు.



భీమవరం జూన్ 18( శ్రీ చక్ర ) డిఎన్ఆర్ కళాశాలలో ఈ నెల 19వ తేదీ అనగా గురువారం జరుగు రాష్ట్ర స్థాయి యోగాంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, నర్సాపురం సబ్ కలెక్టర్ దాసిరాజు, భీమవరం ఆర్.డి.ఒ. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎన్ఆర్ కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణ రాజు(బాబు) ఉపాధ్యక్షులు గోకరాజు పాండురంగరాజు తదితరులు

## వెంకటాయపాలెంలో సర్పంచ్ సతీష్ కుమారిచే సామూహిక అక్షరాభ్యాసం





రామచంద్రపురం, జూన్ 18(శ్రీచక్ర)వెంకటాయపాలెం గ్రామంలో రామచంద్రపురం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ సి.డి.పి.ఓ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి అధ్యక్షతన గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే , సామూహిక అక్షరాభ్యాసం , అంగన్వాడి పిలుస్తుంది అనే కార్యక్రమాలు నిర్వహించారు ఈ మేరకు బుధవారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన ఇండక్షన్ స్టవ్స్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ కుమారి చిన్నారులను తన ఒడిలో కూర్చోబెట్టుకుని వారిచే అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె చిన్నారులు భవిష్యత్తులో మంచి ఉన్నతమైన విద్యను అభ్యసించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జి. ఎం. ఎస్ .కె .తులసి అంగన్వాడీ టీచర్స్ ,ఆయాలు గ్రామ పెద్దలు పిల్లల తల్లిదండ్రులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పనులు నిర్లక్ష్యంపై నిఘా పెట్టండి

**మండల సమావేశంలో ఎంపీడీవో రాంబాబు**
**మతుకుమిల్లి గ్రామానికి ఉపాధి పనులు లేకుండా చేశారు**
**పూర్తిఅయిన సచివాలయాలు వినియోగంలోకి తేవాలి**
**హౌసింగ్ నిర్మాణాలు పూర్తయినా బిల్లులు లేవు**
**లోవోల్టేజ్ తో గ్రామాల్లో విద్యుత్తుకు అంతరాయం**





కాజులూరు, జూన్ 18 (శ్రీచక్ర)మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై సంబంధిత అధికారులు ప్రతినిత్యం నిఘా పెట్టాలని కాజులూరు ఎంపీడీవో జె .రాంబాబు సూచించారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో జె. రాంబాబు ఆధ్వర్యంలో ఎంపీపీ మాత భారత అధ్యక్షతన జరిగింది. సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో అధికారులు పర్యవేక్షణ కొరవడి నిర్లక్ష్యంతో ఎక్కడకక్కడ చేసే పనులకు నిబద్ధత లేకపోవడంతో సంబంధం లేకుండా పోతుందని మండలో పలువురు సర్పంచులు ఎంపీటీసీలు అసహనం వ్యక్తం చేశారు. దీంతో ప్రజాప్రతినిధులు సమస్యను గుర్తించిన ఎంపీడీవో రాంబాబు స్పందించి ఇకమీదట ఉపాధి హామీ పనులపై గ్రామంలో సర్పంచ్ ,ఎంపీటీసీ లతోపాటు సంబంధించిన అధికారులు బాధ్యతగా అక్కడ జరిగే పనులపై నిఘా పెట్టాలని సూచించారు. మతుకుమిల్లి గ్రామంలో 2007 సంవత్సరం నుండి నిరాటంకంగా ఉపాధి హామీ పనులు జరిగేవని ఈ సంవత్సరం గ్రామానికి ఉపాధి హామీ పనులు కేటాయించకపోవడంతో గ్రామంలో సుమారు 200 మంది కూలీలు ఉపాధి లేక రోడ్డును పడ్డారని మతకుమిల్లి సర్పంచ్ పెట్టా వీరనాయుడు సభదృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయంపై స్పందించి ఎంపీడీవో సంబంధిత ఉపాధి ఏపీవో వెంకటలక్ష్మి విషయంపై వివరణ ఇవ్వాలని అన్నారు. అయితే పనులు కేటాయించకపోవడం వాస్తవమేనని ఇటీవల గ్రామానికి సంబంధించిన ఉపాధి పనులు ఫైలు జిల్లా కలెక్టర్ దృష్టికి పంపించడం జరిగిందని మేడోరేపో అనుమతులు వస్తాయని తెలిపారు. అలాగే ఉపాధి పనులపై మండల పరిధిలో వస్తున్న పలు సమస్యలపై ఎంపీడీవో ఆరా తీయగా ఏపీవో పొంతనలేని సమాధానం చెప్పడం, పలుచోట్ల ఉపాధి హామీ పనులపై జరిగిన విషయాలు ఎంపీడీవో దృష్టికి తీసుకురాకపోవడంతో సమావేశంలో విషయం తెలిసిన ఎంపిడివో అన్నీ మీరే చూసుకుంటే ఇక మేమెందుకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మతుకుమిల్లి ,తిప్పరాజుపాలెం తదితరు గ్రామాల్లో నోవోల్టేజ్ సమస్యతో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వంలో మంజూరైన గ్రామ సచివాలయాలు నిర్మాణాలు పూర్తయినప్పటికీ వాటిని వినియోగంలో తీసుకురావడం లేదని ఉప్పుమిల్లి గ్రామ సర్పంచ్ సభదృష్టికి తీసుకువచ్చారు. హౌసింగ్ నిర్మాణాలు పూర్తయినప్పటికీ బిల్లులు ఇంకా రాలేదని శెలపాక , ఒంటితాడి సర్పంచ్లు పి. గనిరాజు, నెల్లి బ్రహ్మాజీలు సభదృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా మండలంలో రాజు డ్రైవ్ ఆక్రమణకు గురవుతుందని, తూటూ డెక్క తో నిండిపోయిందని ఇప్పటివరకు అభివృద్ధి పనులు చేపట్టలేదని ఇలా అయితే వచ్చే తొలకరి కి వరిసాగు చోటు ఎలాగని పలువురు సర్పంచ్లు ఎంపీటీసీలు ప్రశ్నించారు. మండల పరిధిలో 40 లక్షల రూపాయలతో తూటుడక్క తీసేందుకు నిధులు మంజూరు అయ్యాయని వీటిని నీటి సంఘ అధ్యక్షుల పర్యవేక్షణలో పనులు జరుగుతాయని ఏఈ పి .వీరబాబు తెలియజేశారు. సమావేశంలో పలువురు గ్రామ సమస్యలపై సద్దృష్టికి తీసుకురాగా ఎంపీడీవో రాంబాబు స్పందించి ఆ సమస్యలపై త్వరలో అధికారుల ద్వారా పరిష్కారం చేయనున్నట్లు తెలియజేశారు. ఇది ఎలా ఉండగా సమావేశానికి ఆర్డబ్ల్యూఎస్ అధికారి గయ్హాసావడంతో మండలంలో త్రాగునీటి సమస్య చెప్పుకునేందుకు అవకాశం లేకుండా ఇప్పటికే గ్రామాల్లో జల జీవన మిషన్ ద్వారా జరుగుతున్న పనుల్లో నాణ్యత కనబడుతుంది గ్రామాల్లో వేసే టాపులకు సొమ్ములు వసూలు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు సబదృష్టికి తీసుకురావడానికి పలువురు వచ్చినప్పటికీ సంబంధించిన శాఖ అధికారి రాకపోవడంతో మౌనంవహించారు.కార్యక్రమంలో జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటరమణ, రేకాడి విజయ, సర్పంచ్లు భూపతిరాజు వెంకట సూర్యనారాయణ రాజు, ఎంపీటీసీలు గొల్లపల్లి సింహాద్రి రావు కొప్పిశెట్టి కృష్ణమూర్తి, మండల స్థాయి అధికారులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యువత విద్యపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**-Xయువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





జూన్ 26న మాదకద్రవ్యాలు నిరోధక దినోత్సవం. భీమవరం జూన్ 18( శ్రీ చక్ర )యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేలా పెద్ద ఎత్తున అవగాహన ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన “నషా ముక్త్ భారత్ అభియాన్” క్యాంపెన్ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత కమిటీ సభ్యులతో సమీక్షించారు. జూన్ 26న మాదకద్రవ్యాలు నిరోధక దినోత్సవం సందర్భంగా యువతకు అవగాహన కల్పించేందుకు పలు సందేశాత్మక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్తుత్వం పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ హాట్స్పాట్ ను గుర్తించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వర్క్ షాప్ లు పెద్ద ఎత్తున నిర్వహించాలని సూచించారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రానున్న వారం లోపు డి ఎడిషన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారిని మార్చడం కన్నా, ముందుగా నిరోధించడమే లక్ష్యంగా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో దివ్యాంగులు శాఖ సహాయ సంచాలకులు రామ్ కుమార్, డి సి హెచ్ ఎస్ పగడాల సూర్యనారాయణ, ఎక్సైజ్ సీఐ ఆర్ వి. ప్రసాద్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి , డి ఐ ఈ ఓ కార్యాలయం సూపరింటెండెంట్ ఎం కనకదుర్గాదేవి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ కే చిట్టి వెంకయ్య, సిడిపిఓ టీకేవీ లక్ష్మీకాంతం, విద్యా, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి ..- డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు






భీమవరం జూన్ 18( శ్రీ చక్ర )బుధవారం జిల్లా కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో పీఎం జన్ మాన్ కార్యక్రమంలో భాగంగా సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహన సదస్సుకు జిల్లా రెవిన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ ఎనీమియా రక్త సంబంధిత రుగ్మతి. ఈ వ్యాధిపై తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా వైద్య శాఖతో పాటు జిల్లా ఎడ్యుకేషన్, ఐసిడిఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలు అధికారులతో ఆయన మాట్లాడుతూ సికిల సెల్ ఏనీమియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ వ్యాధిని గుర్తించి సకాలంలో చికిత్స చేయించు కోగలిగితే, రోగి మరణించే ప్రమాదం తగ్గుతుందని అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కారణంగా రోగి చాలా సమస్యలను ఎదుర్కొంటాడన్నారు. ఈ సమస్య పుట్టుకతో కూడా రావచ్చునని, సికిల్ సెల్ ఏనీమియా వ్యాధి ఎర్ర రక్త కణాలను ప్రభావితం చేస్తుందని, దీని కారణంగా శరీరంలో ఎర్ర కణాల లోపం ఏర్పడుతుందన్నారు. హిమోగ్లోబిన్ ప్రోటీన్ అసాధారణత శరీరంలో ఉన్న ఎర్ర రక్త కణాల విచ్ఛిన్నానికి ప్రధాన కారణం అన్నారు. ఇది కొన్ని జన్యుపరమైన కారణాల వల్ల జరగవచ్చు. అందుకే సికిల్ సెల్ అనేది జన్యుపరమైన వ్యాధి అన్నారు. తల్లిదండ్రులిద్దరికీ ఈ వ్యాధి ఉన్నట్లు అయితే వీరికి జన్మించే శిశువుకి కూడా ఈ వ్యాధి బారిన పడతారన్నారు. సికిల్ సెల్ వ్యాధి ఉన్న రోగిలో ఈ ఎర్ర రక్త కణాల జీవిత కాలం 20 నుంచి 30 రోజులు మాత్రమే ఉంటుందన్నారు. ఇవి కేవలం ముప్పై రోజుల్లోనే నాశనం అవుతాయన్నారు. సికిల్ సెల్లో ఎర్ర రక్త కణాలు చాలా నెమ్మదిగా ఉత్పత్తి అవుతాయి కనుక వ్యక్తి శరీరంలో రక్తం లేకపోవడంతో రక్త హీనత ఏర్పడుతుందన్నారు. ఈ వ్యాధి నిర్ధారణ కోసం చేసే రక్త పరీక్ష ఖరీదు చాలా తక్కువలోనే ఉంటుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలులో ఈ వ్యాధి నిర్ధారణ ప్రాథమిక పరీక్షలను చేస్తారని ఆయన తెలిపారు.అనంతరం 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్మూలన మిషన్ అవగాహన గోడ పత్రికలను, కరపత్రాలను డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి జి.గీతా బాయి, జిల్లా సహాయ వైద్యశాఖ అధికారి బి.భాను నాయక్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి.లక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామాంజనేయ రాజు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి పుష్పరాణీ, డి ఎన్ ఎం ఓ వి.క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పార్టీకి మంచిరోజులేనా

శ్రీకాకుళం, జూన్ 18, వైసీపీ అధినేత జగన్ ఎక్కడకు పర్యటనకు వెళ్లినా విపరీతంగా జనం వస్తున్నారు. వాళ్లు కార్యకర్తలు కావచ్చు. అభిమానులు కావచ్చు. కూటమి ప్రభుత్వంపై విసుగు చెందని వారు కావచ్చు. ఎవరైనా సరే జగన్ పర్యటనలో జనం మాత్రం విపరీతంగా వస్తుండటంతో పార్టీ నేతల్లో ఉత్సాహం పెరుగుతుంది. జగన్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత జరిపిన పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. ప్రాంతాలకు అతీతంగా సక్సెస్ కావడంతో వైసీపీ నేతల్లో తిరిగి ఉత్సాహం ఉరకలేస్తుంది. జగన్ ఏడాది కాలం నుంచి రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర లోని అనేక ప్రాంతాల్లో పర్యటించారు. తిరుపతి, కడప, అనంతపురం, కర్నూలు రాయలసీమలోనూ, విశాఖ, శ్రీకాకుళం ఉత్తరాంధ్రలోనూ, తెనాలి, పొదిలి కోస్తాంధ్ర జిల్లాల్లో పర్యటించారు.. ఇప్పటి వరకూ జగన్ పర్యటించిన అన్ని ప్రాంతాలకు జనం పోటెత్తారు. జనసమీకరణ చేయడానికి పార్టీ ప్రతిపక్షంలో ఉంది. వచ్చే ఎన్నికలలో పోటీ చేయాలనుకునే వారు చేసే బలప్రదర్శన కాదు. చాలా వరకూ జగన్ కోసం వచ్చినవారేనని వైసీపీ నేతలు చెబుతున్నారు. వాహనాలను సమకూర్చకుండానే, ఎలాంటి సదుపాయాలు కల్పించకుండానే జనం తరలి రావడం చూసి నేతల్లో ఒకరమైన విజయదరహాసం కనపడుతుంది. ప్రజల్లో వచ్చిన మార్పునకు సంకేతమని సీనియర్ వైసీపీ నేత ఒకరు వ్యాఖ్యానించారు. జగన్ వస్తున్నారని తెలిసి తాము ఆహ్వానించకుండానే పత్రికలు, టీవీల్లో వార్తలు చూసి వచ్చిన వారే ఎక్కువగా కనిపిస్తున్నారని ఆయన అనడం తాము విజయానికి చేరువలో ఉన్నామని చెప్పకనే చెప్పారు… వైసీపీ అధినేత జగన్ పర్యటనకు స్పందన మామూలుగా లేకపోవడంతో ఇక నేతలు కూడా పార్టీని వీడే ఆలోచన మానుకున్నట్లే కనపడుతుంది. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసీపీదే అధికారం అని మానసికంగా వైసీపీ నేతలు సిద్ధమయ్యారు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో ఉన్న తెనాలిలోనూ జనం అంత మేర వచ్చారంటే ఇక చెప్పాల్సిన పనిలేదంటున్నారు. ఇక పొదిలిలో పొగాకు రైతుల పరామర్శకు వెళ్లినప్పుడు జగన్ హెలికాప్టర్ దిగిన దగ్గర నుంచి యువకులు, మహిళలు, రైతులు ఇలా అన్ని వర్గాల ప్రజలు హాజరవ్వడంతో ఇక తమకు తిరుగులేదన్న అభిప్రాయంలోకి జగన్ పార్టీ నేతలు వచ్చారు. ఇక ఎప్పుడు ఎన్నికలు జరిగినా తమదే విజయం అన్న ధీమా ఫ్యాన్ పార్టీ నేతల్లో పెరిగింది. నాడు చంద్రబాబు సభలకూ… 2024 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అనేక కార్యక్రమాలు పెట్టారు. అనేక నినాదాలతో కార్యక్రమాలను పెట్టి జనం ముందుకు వెళ్లారు. ఒంగోలు నాడు పెట్టిన మహానాడు సూపర్ సక్సెస్ అయింది. అప్పుడే టీడీపీ విజయం ఖాయమయిందని క్యాడర్ లో విశ్వాసం కనిపించింది. కందుకూరు, గుంటూరు వంటి సభల్లో తొక్కిసలాట జరిగి మరణించినా ఎవరూ వెనక్కు తగ్గలేదు. అదే విశ్వాసం ఇప్పుడు వైసీపీ క్యాడర్ లోనూ కనిపిస్తుంది. వైసీపీ సోషల్ మీడియా కూడా రెండు మూడు నెలల కంటే ముందు ఇప్పుడు యాక్టివ్ గా మారింది. జనం రాక చూసిన వైసీపీ నేతలు తమను అరెస్ట్ చేసుకోండి అని సవాళ్లు విసరడం కూడా అధికారంలోకి రావడం గ్యారంటీ అని భావించడం వల్లనేనని అంటున్నారు. మొత్తం మీద ఎన్నికలకు నాలుగేళ్ల ముందే వైసీపీ లో మంచి జోష్ కనిపిస్తుండటం ఆ పార్టీ నేతలను యాక్టివ్ చేసిందనే చెప్పాలి.




# ఇంగ్లండ్‌కు సూర్యకుమార్.. స్పోర్ట్స్ హెర్నియాకు ట్రీట్‌మెంట్




న్యూఢిల్లీ: టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.ఇంగ్లండ్‌కు పయనమయ్యాడు. అతను అక్కడ శస్త్ర చికిత్స చేయించుకోనున్నాడు. గజ్జల్లో గాయానికి అతను ట్రీట్మెంట్ తీసుకోనున్నాడు. ఒకవేళ అవసరం అయితే స్పోర్ట్స్ హెర్నియాకు శస్త్ర చికిత్స తీసుకునే అవకాశాలు ఉన్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌లో.. సూర్యకుమార్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఆ టోర్నీలో అతను ముంబై ఇండియన్స్ తరపున 700 పైగా రన్స్ స్కోర్ చేశాడు. ఆ తర్వాత ఈ మధ్యే ముంబై ప్రీమియర్ లీగ్ టీ20 కూడా ఆడాడతను.అయితే ముంబై టీ20 టోర్నీ ఆడుతున్న సమయంలో.. అతని గజ్జల్లో నొప్పి మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. వరుసగా బ్రేక్ లేకుండా క్రికెట్ ఆడడం వల్ల కూడా సమస్య అధికంగా అయినట్లు అనుమానిస్తున్నారు. స్పోర్ట్స్ హెర్నియా చికిత్స కోసం యూకేకు సూర్య వెళ్లినట్లు ఓ బీసీసీఐ అధికారి ద్వారా తెలిసింది. అయితే మళ్లీ ఆగస్టు నెల వరకు టీ20 మ్యాచ్‌లు లేకపోవడంతో.. ఈ సమయంలో ట్రీట్మెంట్ తీసుకోవాలని సూర్య భావించాడు. చికిత్స ముగిసిన తర్వాత బెంగుళూరులోని ఎక్సలెన్సీ సెంటర్‌లో కోలుకునే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు.

# లండన్‌లోని కోహ్లీ నివాసానికి వెళ్లిన శుభ్‌మన్ గిల్, పంత్



డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో తొలి సిరీస్‌కోసం భారత జట్టు పక్కాగా సిద్ధమవుతోంది. ఇంగ్లండ్‌తో జూన్ 20న జరుగబోయే తొలి టెస్టులో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది శుభ్‌మన్ గిల్ సేన. ఇప్పటికే ఆటగాళ్లంతా ఇంగ్లండ్ చేరుకున్నారు. సిరీస్ ఆరంభానికి సమయం దగ్గరపడుతుండటంతో జట్టు ఆటగాళ్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో లండన్‌లోని భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ నివాసానికి పలువురు స్టార్ క్రికెటర్లు వెళ్లినట్లు తెలిసింది. టెస్ట్ కెప్టెన్ శుభమన్ గిల్, వైస్ కెప్టెన్ రిషభ్ పంత్, పేసర్ మహ్మద్ సిరాజ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు కోహ్లీ ఇంటికి వెళ్లినట్లు తెలిసింది. వీరికి కోహ్లీ ఫ్యామిలీ ప్రత్యేక ఆతిథ్యం ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.భారత్, ఇంగ్లండ్‌ల మధ్య ఐదు టెస్టుల సిరీస్‌కు మరో రెండు రోజులే ఉంది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లే మైదానంలో ఇరుజట్ల మధ్య తొలి టెస్టు జరుగనుంది. డబ్ల్యూటీసీ కొత్త సైకిల్‌లో ఇరుజట్లకు ఇది మొదటి సిరీస్. రాహుల్ ద్రవిడ్ సారథ్యంలో చివరిసారిగా 2007లో ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ విజేతగా నిలిచిన టీమిండియా.. ఈసారి ట్రోఫీ కొల్లగొట్టాలనే కసితో ఉంది. దాంతో, ఇరుజట్ల మధ్య హోరాహోరీ పోరు ఖాయం అనిపిస్తోంది. ఇక ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లండ్ నుంచి హుటాహుటిన స్వదేశం వచ్చిన గంభీర్ త్వరలోనే జట్టుతో కలవనున్నారు.

# రెడిట్ బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్




న్యూఢిల్లీ: రెడిట్ సోషల్ మీడియా సంస్థకు.. భారత లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్( బ్రాండ్ అంబాసిడర్ అయ్యారు. క్రీడా వర్గాల్లో, క్రీడా అభిమానుల్లో తమ ఫ్లాట్‌ఫామ్‌ను విస్తరించాలన్న ఉద్దేశంతో సచిన్‌ను అంబాసిడర్‌గా నియమించినట్లు తెలుస్తోంది. తన అఫీషియల్ రెడిట్ అకౌంట్ ద్వారా సచిన్ అభిమానులకు అందుబాటులో ఉండాడు. ఆ ఫ్లాట్‌ఫామ్‌లో యూజర్స్‌తో యాక్టివ్‌గా ఎంగేజ్ అవుతాడు. సబ్‌రెడిట్స్‌తో చర్చల్లో సచిన్ పాల్గొననున్నాడు. పర్సనల్ స్టోరీలు, మ్యాచ్ విశ్లేషణలు, విశిష్టమైన కాంటెంట్‌ను తన ఫ్యాన్స్ సచిన్ షేర్ చేసుకోనున్నారు. భారత క్రికెట్, భారతీయ క్రీడల గురించి రెడిటర్స్‌తో చర్చించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు సచిన్ పేర్కొన్నారు. ఫ్యాన్స్‌తో కొత్త రీతిలో తమ అనుభవాల్ని పంచుకునే అవకాశం వచ్చిందన్నారు.

# వెస్టిండీస్ జట్టులోకి గేల్, బ్రావో, పొలార్డ్ ఎంట్రీ!

వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025(చిఅఒ 2025) రెండో సీజన్ జులై 18 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం వెస్టిండీస్ ఛాంపియన్స్ జట్టును ప్రకటించారు. ఈ జట్టులో క్రిస్ గేల్, డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాలు తిరిగి జట్టులోకి ఎంట్రీ ఇచ్చారు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన అన్ని దేశాల దిగ్గజ ఆటగాళ్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారు. గత సీజన్‌లో ఇండియా ఛాంపియన్స్ ఈ టోర్నమెంట్ ను గెలుచుకుంది.వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండో సీజన్ కోసం వెస్టిండీస్ ఛాంపియన్స్ జట్టును ప్రకటించారు. ఈ సారి డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్ కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడునున్నారు. అంతే కాకుండా క్రిస్ గేల్ కూడా తనదైన శైలిలో అదరగొట్టడానికి సిద్దంగా ఉన్నాడు. ఈ దిగ్గజాలు ఈసారి వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో ఎలా రాణిస్తారో చూడాలి.క్రిస్ గేల్, డ్వేన్ బ్రావో, కీరన్ పొలార్డ్, లెండల్ సిమన్స్, విలియం పర్కిన్స్, నికితా మిల్లర్, షెల్డన్ కాట్రెల్, షెన్నాన్ గాబ్రియేల్, దేవ్ మహ్మద్, డ్వేన్ స్మిత్, యాష్లే నర్స్, శివనారాయణ్ చంద్రపాల్, చాడ్విక్ వాల్టన్, ఫిడెల్ ఎడ్వర్డ్స్, సులేమాన్ బెన్‌ఈ టోర్నమెంట్ కూడా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది ఎందుకంటే అభిమానులు పాత అభిమాన దిగ్గజ ఆటగాళ్లను కలిసి ఆడటం చూస్తారు. భారత్ వైపు నుంచి యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్ వంటి దిగ్గజాలు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడటం మీరు చూస్తారు. జులై 19 నుంచి వెస్టిండీస్ ఛాంపియన్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ రెండో సీజన్‌లో తన ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. జులై 19న వెస్టిండీస్ ఛాంపియన్స్ దక్షిణాఫ్రికా ఛాంపియన్స్‌తో తలపడనున్నారు. ఈ మ్యాచ్ బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతుంది. దీని తర్వాత జట్టు తదుపరి మ్యాచ్ జులై 22న ఇంగ్లాండ్ ఛాంపియన్‌తో తలపడనుంది.




# 14 ఏళ్ల ఆటగాడిలో యువరాజ్, లారాను చూశాను: స్టార్ క్రికెటర్

ఇంగ్లాండ్ వికెట్ కీపర్, బ్యాటర్ జోస్ బట్లర్.. రాజస్థాన్ రాయల్స్‌కు చెందిన 14 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలిపై ప్రశంసల వర్షం కురిపించారు. వైభవ్ బ్యాటింగ్‌ను భారత దిగ్గజ క్రికెటర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ లెజెండ్ బ్రియాన్ లారాలతో పోల్చారు. వైభవ్ బ్యాట్ స్వింగ్ వారిద్దరిలాగే అద్భుతంగా, క్లాసిక్‌గా ఉంటుందని జోస్ బట్లర్ అన్నారు. రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ.. 14 ఏళ్ల వయసులో ఐపీఎల్ లోకి అడుగుపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఏప్రిల్ 19, 2025న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ రాజస్థాన్ తరఫున అరంగేట్రం చేశాడు. అప్పుడు వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 14 సంవత్సరాల 23 రోజులు మాత్రమే. ఐపీఎల్ చరిత్రలో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. జోస్ బట్లర్ ఇటీవల స్టువర్ట్ బ్రాడ్‌తో కలిసి చేసిన ఓ పాడ్‌కాస్ట్‌లో వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్‌ను ఎంతగానో మెచ్చుకున్నారు. క్రీజులోకి రాగానే తొలి బంతికే లాంగ్-ఆఫ్ మీదుగా అద్భుతమైన సిక్సర్ కొట్లాడని జోస్ బట్లర్ చెప్పారు. తన అరంగేట్ర ఇన్నింగ్స్‌లో 20 బంతుల్లో 34 పరుగులు చేసి క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడని అన్నారు. ఈ సందర్భాన్ని గుర్తుచేసుకున్న స్టువర్ట్ బ్రాడ్.. రాజస్థాన్ రాయల్స్ 14 ఏళ్ల ఆటగాడిని కొనుగోలు చేసిందని తెలిసినప్పుడు తాను ఆశ్చర్యపోయానని బట్లర్‌తో అన్నాడు. "ఇది ప్రొఫెషనల్ క్రికెట్, కానీ వైభవ్ సూర్యవంశీ కేవలం 14 ఏళ్ల కుర్రాడు. వైభవ్ సెంచరీ కొట్టినప్పుడు మీరు వికెట్ కీపింగ్ చేస్తున్నారని నాకు గుర్తుంది, ఆ సెంచరీ గురించి ప్రపంచమంతా చర్చించుకుంది, ఆ సెంచరీ గురించి నాకు చెప్పండి" అని స్టువర్ట్ బ్రాడ్ కోరాడు.ఏప్రిల్ 28, 2025న గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన శతకాల్లో ఒకటి సాధించాడు. వైభవ్ కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, మొత్తంగా 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ ఇన్నింగ్స్‌లో భారీ సిక్సర్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్ వంటి అంతర్జాతీయ బౌలర్ల బౌలింగ్ లో కూడా బౌండరీలు బాదాడు.జోస్ బట్లర్ మాట్లాడుతూ.. "ఈ కుర్రాడు నాకంటే 20 ఏళ్లు చిన్నవాడు, కానీ మమ్మల్ని మైదానం నలుమూలలా కొడుతున్నాడు. అతను కేవలం సిక్సర్లు కొడుతున్నాడు, అదీ భారీ సిక్సర్లు. వైభవ్ సాధారణ బౌలర్లపైనే కాదు, ప్రపంచంలోని అత్యుత్తమ టీ20 బౌలర్ రషీద్ ఖాన్ బౌలింగ్‌లో కూడా అద్భుతమైన షాట్లు ఆడాడు

# టి-20 ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల.. ఇండియా మ్యాచ్‌ల లిస్ట్..




మహిళల టి-20 ప్రపంచకప్-2026 షెడ్యూల్‌ను గురువారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసిసి) విడుదల చేసింది. ఇంగ్లండ్ వేదికగా 2026 జూన్ 12వ తేదీన ఈ టోర్నమెంట్ ప్రారంభంకానుంది. తొలిసారిగా ఈ టోర్నమెంట్‌లో 12 జట్లు పాల్గొంటున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, వెస్టిండీస్‌లతో పాటు గ్లోబల్ క్వాలిఫయర్స్ ఫలితాల ఆధారంగా మరో నాలుగు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తాయి. జూన్ 12వ తేదీన తొలి మ్యాచ్ ఆతిథ్య ఇంగ్లండ్, శ్రీలంక మధ్య జరగనుంది. టోర్నమెంట్‌లో (౬-20 చినీతీశ్రీట అబీజూ 2026) గ్రూప్-1లో ఇండియా, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, పాకిస్థాన్ ఉన్నాయి. గ్లోబల్ క్వాలిఫయర్‌లో అర్హత సాధించిన జట్లు ఈ గ్రూప్‌లో చోటు దక్కించుకుంటాయి.లీగ్ దశలో జూన్ 14 నుంచి 28 వరకూ ఇండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో తొలి మ్యాచ్‌లో భారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇక టోర్నమెంట్ సెమీఫైనల్స్ జూన్ 30, జూలై 2 తేదీల్లో ఓవెల్ వేదికగా జరుగుతాయి. లార్డ్స్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

టి-20 ప్రపంచకప్-2026 ఇండియా షెడ్యూల్:

జూన్ 14 : ఇండియా వర్సెస్ పాకిస్థాన్, ఎడ్జ్‌బాస్టన్
జూన్ 17 : ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, హెడ్డింగ్లే
జూన్ 21 : ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా, ఓల్డ్ ట్రాఫర్డ్
జూన్ 25 : ఇండియా వర్సెస్ క్వాలిఫయర్, ఓల్డ్ ట్రాఫర్డ్
జూన్ 28 : ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా, లార్డ్స్.

# తొలి టెస్ట్‌కి ముందు కోహ్లీపై బెన్ స్టోక్స్ ఆసక్తికర కామెంట్స్



భారత్, ఇంగ్లండ్ మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కావడానికి ఇంకో రెండు రోజులే ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు లేకుండానే భారత్ బరిలోకి దిగుతోంది. యువ క్రికెటర్ శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో భారత్ జట్టు ఈ సిరీస్‌లో ఎలా ఆడనుందో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సిరీస్ ఆరంభానికి ముందు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్.. విరాట్ కోహ్లీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కోహ్లీ లేకుంటే మ్యాచ్‌లో మజా ఉండదు అని కామెంట్ చేశాడు.టీమిండియా కోహ్లీ సేవలను కచ్చితంగా మిస్ అవుతుందన్న స్టోక్స్ .. అతని పోరాటపటిమ, పట్టుదలకు ఎవరూ సాటిరారని అన్నాడు. 18వ నెంబర్‌ను కోహ్లీ తన గుర్తింపుగా మార్చుకున్నాడని.. వేరే ఆటగాడిపై ఆ నెంబర్ చూడటం విచిత్రంగా అనిపిస్తుందని పేర్కొన్నాడు. కోహ్లీ లేని టెస్ట్ క్రికెట్ అంత గొప్పగా ఉండదని.. కోహ్లీ ప్రత్యర్థిగా ఆడటంలో మజా ఉంటుందని తెలిపాడు. మైదానంలో ఉన్నప్పుడు తాను, కోహ్లీ దాన్ని యుద్ధరంగంగా భావిస్తామని.. ఆట విషయంలో ఇద్దరి ఆలోచనలు ఒకేలా ఉంటాని.. కోహ్లీ ఒక క్లాస్ ప్లేయర్ అని ప్రశంసలు కురిపించాడు.

# టీ20లో అరుదైన రికార్డు.. రోహిత్ సరసన మ్యాక్స్‌వెల్

టీ20 క్రికెట్ లో ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ అరుదైన రికార్డు సాధించాడు. ఈ క్రమంలో భారత స్టార్ క్రికెటర్ రోహిత్ శర్మ సరనసన మ్యాక్సీ చేరాడు. మేజర్ లీగ్ క్రికెట్ 2025లో భాగంగా లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మ్యాక్స్‌వెల్ వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు తరఫున బరిలో దిగాడు. ఈ మ్యాచ్‌లో మ్యాక్స్ వెల్



శతకంతో విజృంభించాడు. కేవలం 49 బంతుల్లో 2 ఫోర్లు, 13 సిక్సర్లతో 216.33 స్ట్రైక్ రేట్ తో అజేయంగా 106 పరుగులు చేశాడు. పొట్టి ఫార్మాట్ లో తనకు ఇది ఎనిమిదో సెంచరీ. దీంతో టీ20 క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన నాలుగో క్రికెటర్ గా మ్యాక్స్ వెల్ నిలిచాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ, జోస్ బట్లర్, అరోన్ ఫించ్, డేవిడ్ వార్నర్ సరసన మ్యాక్సీ నిలిచాడు. వార్నర్, ఫించ్, రోహిత్, బట్లర్, మైఖేల్ క్లింగర్ కూడా ఎనిమిది ౬20 సెంచరీలు సాధించారు. కాగా, ఈ ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడు వెస్టిండీస్ ఐకాన్ క్రిస్ గేల్ తొలి స్థానంలో ఉన్నాడు. గేల్ మొత్తం 463 మ్యాచ్‌ల్లో 22 సెంచరీలు చేశాడు. తర్వాత పాకిస్తాన్ బ్యాటర్ బాబర్ ఆజం (11), దక్షిణాఫ్రికాకు చెందిన రిలీ రోసో(9), భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (9) ఉన్నారు.మ్యాచ్ విషయానికి వస్తే.. మ్యాక్స్‌వెల్ తోపాటు మిచెల్ ఓవెన్ 11 బంతుల్లో 32 పరుగులతో చెలరేగడంతో లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్ పై వాషింగ్టన్ ఫ్రీడమ్ 113 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా, గత సంవత్సరం జట్టుకు నాయకత్వం వహించిన స్టీవ్ స్మిత్ లేకపోవడంతో.. అతని స్థానంలో కెప్టెన్ గా గ్లెన్ మ్యాక్స్‌వెల్ బాధ్యతలు చేపట్టాడు. అతని కెప్టెన్సీలో జట్టు ఇప్పటివరకు ఒక మ్యాచ్ గెలిచి ఒక మ్యాచ్ ఓడిపోయింది.


# వర్షాకాలంలో ప్రైవేట్ పార్ట్స్ లో దురద నివారించే హోం రెమెడీస్



నిణ వర్షాకాలంలో స్త్రీ, పురుషులిద్దరి ప్రైవేట్ పార్ట్స్‌లో దురదలు సాధారణంగా వచ్చే సమస్య. ఈ రోజుల్లో చెమటలు పట్టడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది, ఫలితంగా దురద లేదా మంట వంటి సమస్యలు వస్తాయి. ప్రైవేట్ భాగాలలో దురద ఇతరుల ముందు అసౌకర్యాన్ని మరియు ఇబ్బందిని కలిగిస్తాయి. ఇది పెద్ద సమస్య కానప్పటికీ, ఈ సమస్యను విస్మరించడం వల్ల ప్రమాదం మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే కొన్ని హోం రెమెడీస్‌తో ఈ సమస్యను అధిగమించవచ్చు. బహిరంగంగా ఇబ్బంది పడకుండా, ఈ కొన్ని మన వంటగదిలో పదార్థాలను అనుసరించడం ద్వారా మీరు ఈ సమస్యను అధిగమించవచ్చు. కాబట్టి ఈ హోం రెమెడీస్ ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం. ఉద్యోగం దొరకడం లేదా..? అయితే ఈ మంత్రాన్ని పారాయణం చేస్తే ఫలితం మీరే చూస్తారు..!! మిథున రాశి వారికి చురుకుదనం ఎక్కువ..పూర్తి లక్షణాలను తెలుసుకోండి..!! వేప ఆకులు వేపలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. ఇది యాంటీ ఫంగల్, ఇది శరీరంలో ఇన్ఫెక్షన్లు పెరగకుండా నిరోధిస్తుంది. దీనిని ఉపయోగించాలంటే కొన్ని వేప ఆకులను స్నానపు నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయాలి. లేదా వేప ఆకులను నీటిలో వేసి 10 నిమిషాలు ఉడికించాలి. నీరు చల్లబడిన తర్వాత, ఈ నీటితో మీ ప్రైవేట్ భాగాలను కడగాలి. వంట సోడా బేకింగ్ సోడా బాత్ తీసుకోవడం వల్ల ఈస్ట్ ఇన్ఫెక్షన్లు అలాగే దురద నుండి ఉపశమనం పొందవచ్చు. బేకింగ్ సోడా యాంటీ ఫంగల్ లక్షణాలు కలిగి ఉన్నట్లు 2012 ఓ అధ్యయనంలో కనుగొన్నారు. బేకింగ్ సోడా ఈస్ట్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే కణాలను నాశనం చేస్తుందని 2014 అధ్యయనం కనుగొంది. దీన్ని ఉపయోగించడానికి, మీ స్నానపు నీటిలో అర కప్పు బేకింగ్ సోడా కలపండి మరియు దానిని కరిగించండి. ఇప్పుడు బాత్ టబ్‌లో 10-20 నిమిషాలు కూర్చోండి.చర్మానికి టీ ట్రీ ఆయిల్ టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. ఇందుకోసం 4 నుంచి 6 చుక్కల టీ ట్రీ ఆయిల్ తీసుకుని ప్రైవేట్ పార్ట్ పై భాగంలో రాసి కొంత సమయం తర్వాత కడిగేయాలి. కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!! చర్మానికి కొబ్బరి నూనె ప్రైవేట్ పార్ట్స్‌లో మంట మరియు దురద వంటి సమస్యలు ఉంటే గోరువెచ్చని కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. మీరు చేయాల్సిందల్లా కొబ్బరి నూనెను కొద్దిగా వేడి చేసి నేరుగా మీ ప్రైవేట్ భాగాలపై రాయండి. చర్మం దురద కోసం ఆపిల్ సైడర్ వెనిగర్ యాపిల్ సైడర్ వెనిగర్ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంది, ఇది బ్యాక్టీరియా నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడుతుంది. ప్రైవేట్ భాగాల దురద నుండి ఉపశమనం పొందడానికి 1 గ్లాసు నీటిలో 2 టీస్పూన్ల ఆపిల్ సైడర్ వెనిగర్ కలపండి. నీరు మరియు ఆపిల్ సైడర్ వెనిగర్ మిశ్రమంతో ప్రతిరోజూ ప్రైవేట్ భాగాలను శుభ్రం చేయండి. ఇది మీకు దురద మరియు ప్రైవేట్ మొటిమల నుండి కూడా ఉపశమనం ఇస్తుంది. పెళ్లైన 3 నిమిషాలకే పెళ్లి పెటాకులైంది..ఎందుకో తెలుసా?వరుడు ఆపని చేయడం వల్లే.. ఆహారంలో పెరుగు మరియు తేనెను ఉపయోగించడం పెరుగులో ప్రీబయోటిక్స్ ఉంటాయి, ఇవి ప్రైవేట్ భాగాలలో దురద మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి. పెరుగులో తేనె కలపడం రెండు విధాలుగా పనిచేస్తుంది. మొదటిది, తేనెలో నొప్పిని తగ్గించే శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. అదే సమయంలో, పెరుగులో దురదను తగ్గించే ప్రీబయోటిక్స్ ఉంటాయి. అదనంగా, ఇది బ్యాక్టీరియా అసమతుల్యతను సరిచేయడంలో సహాయపడుతుంది, తద్వారా మీరు ఈస్ట్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదంలో ఉండరు. మీరు పెరుగు మరియు తేనె మిశ్రమాన్ని తినవచ్చు. అలాగే ఈ రెండు పదార్థాలను మిక్స్ చేసి ప్రైవేట్ పార్ట్ పై భాగంలో అప్లై చేయడం వల్ల శీఘ్ర ఫలితాలు పొందవచ్చు. ఇది మీకు త్వరలో ఉపశమనం కలిగిస్తుంది.

# వర్షాకాలంలో శరీర దుర్వాసన: చెమట వాసనను వదిలించుకోవడానికి చాలా సింపుల్ టిప్స్..ఇలా చేస్తే చాలు..

వేసవి రోజుల్లో శరీరం చాలా చెమట పడుతుంది. దీని వల్ల శరీరం చెమట వాసన వస్తుంది. వర్షాకాలంలో కూడా ఇదే సమస్య ఎదురవుతోంది. వాతావరణంలో తేమ కారణంగా, చెమట పట్టిన తర్వాత చర్మం జిడ్డుగా మరియు జిగటగా మారుతుంది. వర్షాలు కురిసిన తరువాత, వాతావరణం ప్రతిచోటా చల్లగా ఉంటుంది, కానీ వాతావరణంలోని తేమ యొక్క ప్రభావాలు చెమటకు దారితీస్తాయి. చెమట పట్టిన తర్వాత శరీరం నుంచి దుర్వాసన వస్తుంది. వర్షాకాలంలో డయేరియా ప్రమాదం, ఈ హోం రెమెడీస్ తక్షణ ఉపశమనాన్ని అందిస్తాయి స్వేద గ్రంథుల నుండి విడుదలయ్యే చెమటకు వాసన లేదా సువాసన ఉండదు. కానీ చర్మంలోని బ్యాక్టీరియా చెమటతో తాకినప్పుడు శరీర దుర్వాసన మొదలవుతుంది. అప్పుడు చెమటతో కూడిన మరియు దుర్వాసనతో కూడిన పదార్థాలు ఉత్పత్తి అవుతాయి. ఈ కారణంగా శరీరం దుర్వాసన వస్తుంది. మీరు ఈ విధంగా మాట్లాడటం ఖచ్చితంగా మీ భాగస్వామిని బాధపెడుతుంది కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! శరీర వాసన బ్రోకలీ, రెడ్ మీట్, క్యాబేజీ లేదా ఆల్కహాల్ వంటి అనేక ఆహారాలపై ఆధారపడి ఉంటుంది. శరీర దుర్వాసనను నివారించడానికి మీరు ఇంటి నివారణలను తీసుకోవచ్చు. ఇంట్లో ఇలా చేయడం వల్ల శరీరం చెమట వాసన రాదు. చెమట నుండి నోటి దుర్వాసన రాకుండా ఉండాలంటే ఎలాంటి హోం రెమెడీస్ ఫాలో చేయాలో తెలుసుకుందాం.. నిమ్మరసం బేకింగ్ సోడాను నిమ్మరసంలో మిక్స్ చేసి ఈ పేస్ట్‌ను చంకలపై అప్లై చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు అలాగే



ఉంచి చంకలను శుభ్రం చేసుకోవాలి. నిమ్మకాయలోని గుణాలు అండర్ ఆర్మ్ దుర్వాసనను తగ్గించడంలో సహాయపడతాయి. మిగిలిన నిమ్మకాయ పేస్ట్‌ను చర్మంపై రాయవద్దు. కరకరలాడే చకోడీలు.. వేల ఏళ్లుగా చేస్తున్న టేస్టీ డిష్..!! గ్రీన్ టీ బ్యాగ్ గ్రీన్ టీ శరీరానికి అవసరమైన ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరాన్ని డిటాక్సిఫై చేయడంలో సహాయపడతుంది. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల శరీరం లోపలి నుండి శుభ్రం అవుతుంది. వర్షపు రోజులలో చెమట వాసనను నివారించడానికి మీరు గ్రీన్ టీని తీసుకోవచ్చు. అలాగే గ్రీన్ టీని గోరువెచ్చని నీటిలో నానబెట్టి కొద్దిసేపు చంకలో ఉంచి చంకను నీటితో శుభ్రం చేసుకోవాలి. నేటి రాశి ఫలాలు: ఈరోజు ధనుస్సు రాశివారికి అదృష్టం!మిథున, కుంభ రాశులకి సూపర్ గా ఉంటుంది.మిగతా రాశుల పరిస్థితి రోజ్ వాటర్ రోజ్ వాటర్ చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడానికి ఉపయోగిస్తారు. రోజ్ వాటర్ చర్మ రంధ్రాలను తగ్గిస్తుంది మరియు కొన్ని చుక్కల రోజ్ వాటర్ ను ఆపిల్ సైడర్ వెనిగర్ తో కలపండి. తర్వాత ఈ నీటిని స్ప్రే బాటిల్‌లో నింపాలి. ఈ మిశ్రమాన్ని చంకలకు అప్లై చేయడం వల్ల చంకల్లోని దుర్వాసన తగ్గుతుంది. రోజ్ వాటర్ యొక్క తేలికపాటి సువాసన శరీర దుర్వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చెమట వల్ల వచ్చే శరీర దుర్వాసనను తగ్గించడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ ఉపయోగించండి. ఇది చంకలోని బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ ను నీళ్లలో కలిపి చంకలపై అప్లై చేయాలి. హైడ్రేటెడ్ గా ఉండండి వేసవిలో లాగే వర్షాకాలంతో సరిగా నీళ్ళు తాగరు.దాంతో శరీరం డీహైడ్రేషన్ కు గురి అవుతుంది. చెమట దుర్వాసన వస్తుంది. కాబట్టి రోజులో దాహం కాకపోయినా తగినంత నీరు తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది. దాంతో చెమటను పలుచన చేసి, దాని దుర్వాసనను తగ్గిస్తుంది. స్పైసీ ఫుడ్స్ తినడం మానుకోండి ఉప్పు, కారం మరియు మసాలా ఆహారాలు శరీరంలో వేడిని పెంచుతాయి, ఇది మరింత చెమటకు దారితీస్తుంది. వర్షాకాలంలో, చెమట మరియు శరీర దుర్వాసనను తగ్గించడానికి తేలికైన పని, కారం, మసాలాలు లేని భోజనం తినడానికి ప్రయత్నించండి. రెగ్యులర్ స్నానం వర్షాకాలంలో, సరైన పరిశుభ్రతను నిర్వహించడం చాలా ముఖ్యం. వేసవి కాలంలో మాదిరిగానే రోజుకు కనీసం రెండుసార్లు స్నానం చేయడం వల్ల చెమట మరియు బ్యాక్టీరియాను తొలగించుకోవచ్చు, చెడు శరీర దుర్వాసన రాకుండా తగ్గిస్తుంది.

# వర్షాకాలంలో జుట్టు రాలడాన్ని నివారించడానికి ఈ ఐదు న్యాచురల్ హెయిర్ ఆయిల్స్




వేసవి తర్వాత వర్షాకాలం ప్రారంభం అయింది మరియు ఈ సీజన్ జుట్టు రాలడానికి కారణం అవుతుంది. గాలిలో తేమ మరియు హుముడిటి కారణంగా, మూలాలు బలహీనంగా మారతాయి మరియు మన జుట్టు రాలిపోయే అవకాశాలు పెరుగుతాయి. పోషకాహారం మరియు జీవనశైలి మన జుట్టును ఎంత ప్రభావితం చేస్తుందో, వాతావరణం కూడా సమాన పాత్ర పోషిస్తుంది. మీరు జుట్టు రాలడం సమస్యతో పోరాడుతున్నట్లయితే, రుతుపవనాలు మీకు మరింత దారుణంగా మారవచ్చు. కాబట్టి మీరు మీ జుట్టు గురించి చాలా ఆందోళన చెందుతుంటే, జుట్టు మొదళ్లకు అవసరమైన పోషణను ఇవ్వండి. ఈ సంవత్సరం శ్రావణ మాసం ఎప్పుడు ప్రారంభం అవుతుంది? శ్రావణ సోమవారాలు ఎన్ని వచ్చాయి? ప్రాముఖ్యత ఏంటి జుట్టు మూలాలకు బలం మరియు పోషణను అందించడానికి నూనెను రాయడం అనేది అత్యంత ప్రసిద్ధి చెందిన ఔషధాలలో ఒకటి కాబట్టి, ఈ వర్షాకాలంలో బలమైన మెరిసే జుట్టును పొందడానికి ఈ నూనెలను మీ జుట్టుకు రాయడం ప్రయత్నించండి. పక్క చూపులకు.. పక్కా కారణాలు ఇవే..!! 1) ఎర్ర ఉల్లిపాయ నూనె ఎర్ర ఉల్లిపాయ నూనె దాని అద్భుతమైన ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందింది. ఇది స్కాల్ప్ యొక్క జూఊ స్థాయిని నిర్వహించడంలో సహాయపడుతుంది మరియు తద్వారా జుట్టుకు బలాన్ని అందిస్తుంది. వర్షాకాలంలో ప్రజల అత్యంత సాధారణ సమస్య అయిన చుండ్రు మరియు చిట్లిన జుట్టుతో వ్యవహరించడంలో కూడా ఇది సహాయపడుతుంది. 2) భృంగరాజ్ ఆయిల్ జుట్టు రాలడం సమస్యకు ఆయుర్వేదంలో కొన్ని అద్భుతమైన నివారణలు ఉన్నాయి. బృంగరాజ్ నూనె యొక్క మంచితనం జుట్టు పల్చబడటం మరియు బట్టతల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. బృంగరాజ్ జుట్టు కుదుళ్లను పోషించడంలో సహాయపడుతుంది మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఇది తలలో రక్త ప్రసరణను కూడా పెంచుతుంది. పెళ్లైన 3 నిమిషాలకే పెళ్లి పెటాకులైంది..ఎందుకో తెలుసా?వరుడు ఆపని చేయడం వల్లే.. 3) కొబ్బరి నూనె కొబ్బరి నూనె జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది మరియు జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కొబ్బరి నూనెలో కొవ్వు ఆమ్లాలు మరియు ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి తలకు లోతైన పోషణను అందించడంలో సహాయపడతాయి. ఇది తలకు చేరితే, జుట్టును బలపరుస్తుంది, అంతే కాదు, జుట్టు పొడిబారడాన్ని ఎదుర్కోవడంలో కొబ్బరి నూనె కూడా చాలా మంచిదని రుజువు చేస్తుంది. కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! 4) లావెండర్ ఆయిల్ కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!! లావెండర్ ఆయిల్ వర్షాకాలంలో ఉత్తమమైన నూనెలలో ఒకటి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీవైరల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు స్కాల్ప్ డ్రై మరియు దురదను నివారిస్తుంది. గరిష్ట ప్రయోజనాల కోసం లావెండర్ నూనెను ఇతర ముఖ్యమైన నూనెలతో కూడా కలపవచ్చు. 5) మస్టర్డ్ ఆయిల్ సీజన్ ఏదైనప్పటికీ, ఆవాల నూనె మసాజ్ మీ మనస్సును రిలాక్స్ చేస్తుంది మరియు ఒత్తిడి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది రక్త ప్రసరణను పెంచుతుంది, ఇది మూలాలకు పోషణను ప్రవహిస్తుంది. ఇది కాకుండా, యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాల కారణంగా ఆవాల నూనె రుతుపవనాలకు కూడా సరైనది.


# కొబ్బరి పువ్వు తింటే ఇన్ని ఆరోగ్యప్రయోజనాలా..!! బరువు కూడా తగ్గిస్తుంది ఇంకా ఎన్నో..!!

కొబ్బరి పువ్వు, ఆహారపరంగా సూపర్ ఫుడ్‌గా చెప్పుకోవచ్చు. మనం గుడిలో కొబ్బరికాయ కొట్టినప్పుడు ఎప్పుడో ఒకసారి మనకు ఈ కొబ్బరి పువ్వు కనిపిస్తుంది. కానీ కొబ్బరి పువ్వును ఉన్న కొబ్బరికాయలను మార్కెట్లో ప్రత్యేకంగా అమ్ముతారు. ఈ కొబ్బరి పువ్వును కూడా ప్రత్యేకంగా అమ్మడం జరుగుతుంది. అయితే భారత దేశంలో కేవలం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే మనకు కొబ్బరి పువ్వు ఎక్కువగా కనిపిస్తుంది. కేరళలో కొబ్బరి పువ్వు ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. కొబ్బరి పంటలు ఎక్కువగా ఎక్కడ ఉన్నా అక్కడ కొబ్బరి పువ్వు మనకు కనిపిస్తుంది. కన్యారాశి వారికి జులై 31 వరకు కనక వర్షం..!! మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొబ్బరి పువ్వును పండిస్తారు. తూర్పు గోదావరి, విశాఖ పట్నం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ కొబ్బరి పంటలను మనం ఎక్కువగా చూడవచ్చు. అయితే ఈ కొబ్బరి పువ్వులో ఎన్నో పోషకాలుంటాయ్, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు మనకు అందిస్తుంది. దీనిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకుందాం. : రెండు తలలు 4 కాళ్లు 4 చేతులతో శిశువు జననం..!! కొబ్బరి పువ్వులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వు కలిగి ఉంటాయ్. ముఖ్యంగా విటమిన్ అ, విటమిన్ ః1, విటమిన్ ః5, విటమిన్ ః6, విటమిన్ ఇ లను సమృద్ధిగా కలిగి ఉంటుంది. అలాగే పొటాషియం, ఐరన్ మరియు మెగ్నీషియం వంటి ఖనిజాలు కూడా ఇందులో పుష్కలంగా ఉన్నాయ్. కొబ్బరి పువ్వులో ఉన్న మధ్యమ గొలుసు ట్రైగ్లిసెరైడ్లు (ఓఉబ) ఆరోగ్యకరమైన కొవ్వులుగా పరిగణించబడతాయి. ఇవి శరీరంలో చాలా తేలికగా జీర్ణమవుతాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు, మెటబాలిజాన్ని వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఉండే లౌరిక్ ఆమ్లం శరీరానికి యాంటీ ఫంగల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలను అందిస్తుంది. ఇది ఇమ్యూనిటీని పెంపొందించడంలో, వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో, మలబద్ధకం సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. ఫైబర్ సమృద్ధిగా ఉండటం వలన సులభంగా జీర్ణమవుతుంది. హృదయ ఆరోగ్యం: పాము విషం మందుల తయారీలోనే కాదు.. ఇలా కూడా ఉపయోగిస్తారు..!! కొబ్బరి పువ్వులో ఉన్న ఓఉలు గుండెకు మేలు చేస్తాయి. ఇవి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. ఇవి ఇన్‌స్టాంట్ ఎనర్జీని అందించి, ఆకలి నియంత్రణలో సహాయపడతాయి. కొబ్బరి పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని కాంతివంతంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది చర్మంలో తేమను నిలుపుకోవడానికి, వృద్ధాప్య ఛాయలను, ముడతలను తగ్గించడానికి, ఇతర చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కొబ్బరి పువ్వులో ఉండే కొవ్వు ఆమ్లాలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో, ఘ్నాపక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల బారిన పడకుండా చేస్తాయ్. కొబ్బరి పువ్వును వర్కౌట్ చేసే ముందు తీసుకోవడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. దీని వల్ల వర్కౌట్ మరింత బాగా చేయడానికి వీలు కలుగుతుంది.






# మెగాస్టార్‌తో డ్యూయెట్




చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం (మెగా 157-వర్కింగ్ టైటిల్) షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ చిత్రంలో చిరంజీవికి జోడీగా నయనతార నటిస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే ఉత్తరాఖండ్‌లోని మసూరీలో రెండో షెడ్యూల్ మొదలైంది. ఇందులో చిరంజీవి సహా ప్రధాన తారాగణం అంతా పాల్గొంటోంది. మంగళవారం నయనతార సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ షెడ్యూల్‌లో చిరంజీవి, నయనతారపై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను చిత్రీకరించనున్నారు. దర్శకుడిగా వరుస విజయాలను అందుకుంటున్న అనిల్ రావిపూడి ప్రేమ, కుటుంబ విలువలతో హృద్యంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇందులో చిరంజీవి పాత్ర చిత్రణ నవ్యపంథాలో ఉంటుంది, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని యూనిట్ తెలిపింది. షైన్‌స్క్రీన్స్, గోల్డ్‌బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బేనర్‌పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సినిమాటోగ్రఫీ: సమీర్‌రెడ్డి

# రశ్మికతో కలిసి మళ్లీ దొరికిపోయాడు...



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ మధ్య సాగుతున్న ప్రేమాయణం గురించి ఇవాళ కొత్తగా చెప్పుకోవాల్సిందేమీ లేదు. కొన్నేళ్ళుగా సాగుతున్నదే. అయితే తమ ఇద్దరి మధ్య ఉన్న ప్రేమానుబంధం గురించి రశ్మిక బయటపడినట్టుగా విజయ్ దేవరకొండ మాత్రం బయట పడటం లేదు. వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తున్నాడు.రశ్మిక మాత్రం అవకాశం కుదిరినప్పుడల్లా విజయ్ ఫ్యామిలీతో తనకున్న బాండింగ్ ను విడమర్చి, విపులంగా చెబుతోంది. ఎవరు ఆ రిలేషన్ షిప్ గురించి ప్రశ్నించినా... సంకోచం లేకుండా దాచుకోకుండా డైరెక్ట్ గా చెప్పడం లేదు కానీ ఇన్ డైరెక్ట్ గా అందరికీ తెలిసిందేగా అనేస్తోంది. రశ్మిక ఎప్పుడు విదేశాలకు వెళ్ళినా... ఆమె చుట్టు పక్కల విజయ్ దేవరకొండ లేదా అతని ఫ్యామిలీ మెంబర్స్ ఉన్నారా? అని పరికించి చూడడం అందరికీ అలవాటైపోయింది. అలానే విజయ్ దేవరకొండ ఫారిన్ ట్రిప్ వేసినా... అదే ప్లేస్ కు రశ్మిక కూడా వెళ్ళే ఉంటుందనే సందేహంతో ఆమె సోషల్ మీడియాను సెర్చ్ చేయడం కామన్ అయిపోయింది. ఏ మాత్రం హింట్ దొరికినా... ఇద్దరు ప్రేమికులు కలిసే వెళ్ళారోచ్ అంటూ ఆధారాలతో ఆ ఫోటోలను పెట్టడం పరిపాటిగా మారింది.తాజాగా అలాంటి సంఘటనే ఒకటి ముంబైలో చోటు చేసుకుంది. విజయ్ దేవరకొండ, రశ్మిక మందణ్ణ ఇద్దరూ ముంబై ఎయిర్ పోర్ట్ నుండి వస్తున్న ఫోటో ఒకటి నిన్న రాత్రి నుండి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వైట్ కలర్ డ్రస్ లో రశ్మిక ఉండగా, బ్లూ కలర్ డ్రస్ లో విజయ్ దేవరకొండ ఉన్నాడు. ఇద్దరూ ముఖాలకు మాస్క్ పెట్టుకున్నారు. ఎయిర్ పోర్ట్ బయట కారు ఎక్కుతుండగా కొందరు దీనిని సెల్ లో బంధించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విజయ్ దేవరకొండ ఇప్పుడు 'కింగ్ డమ్' (ఐతినిణటనీఎ) మూవీలో నటిస్తున్నాడు. ఈ సినిమా జూలై నెలాఖరులో లేదా ఆగస్ట్ లో విడుదల కాబోతోంది. అలానే రశ్మిక నటించిన 'కుబేర' (ఐబీఎవతీజీ) సినిమా 20వ తేదీ జనం ముందుకు వస్తోంది. ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అభిమానులను మరింత వెయిట్ చేయించకుండా ఈ జంట ఎప్పుడు తమ ప్రేమకు సంబంధించిన విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తుందో చూడాలి

# విశ్వంభర అక్కడ ఆగిందా?



భోళా శంకర్ తర్వాత చిరంజీవి చాలా గ్యాప్ తీసుకుని యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో చేసిన సినిమా విశ్వంభర. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసుకుని చిరంజీవి తన నెక్ట్స్ మూవీని కూడా మొదలుపెట్టాడు. కానీ ఇంకా విశ్వంభర రిలీజ్ ఎప్పుడనేది మాత్రం క్లారిటీ లేదు. దీంతో ఈ విషయంలో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ ఏడాది సంక్రాంతికే రావాల్సింది కానీ ఆ టైమ్ లో గేమ్ ఛేంజర్ వస్తుండటంతో చిరూ తన సినిమాను వాయిదా వేసుకున్నాడు. దానికి తోడు వీఎఫ్ఎక్స్ వర్క్స్ కూడా పెండింగ్ ఉ ండటంతో విశ్వంభర సినిమా పోస్ట్‌పోన్ అయింది. మొన్నామధ్య రిలీజైన విశ్వంభర టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు భారీ ట్రోలింగ్ జరగడంతో ఇప్పుడు ఆ బాధ్యతల్ని వేరే టీమ్ కు అప్పగించి చాలా జాగ్రత్తగా చేయిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే విశ్వంభర రిలీజ్ లేటవడానికి కారణం ఏంటా అనుకుంటున్న టైమ్ లో ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ వార్త వినిపిస్తోంది. విశ్వంభర సినిమా ఐటెమ్ సాంగ్ దగ్గర ఆగిపోయిందని, ఆ సాంగ్ ను ఏ హీరోయిన్ తో చేయాలా అని చిత్ర యూనిట్ సందిగ్ధంలో ఉందని సమాచారం. యంగ్ హీరోయిన్లను తీసుకుంటే లేని పోని ట్రోలింగ్ తలనొప్పి. ఇక మిగిలింది తమన్నా, పూజా హెగ్డే. తమన్నా ఇప్పటికే చాలా ఐటెం సాంగ్స్ చేసి ఉండటంతో తమన్నా అయితే రొటీన్ అయిపోతుందని పూజా హెగ్డేను తీసుకోవాలా అనే ఆలోచనలో చిత్ర యూనిట్ ఉందట. మొత్తానికి ఐటెం సాంగ్ విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేక విశ్వంభర టీమ్ గత కొన్నాళ్లుగా డిస్కషన్స్ చేస్తుందట. అయితే సీజీ వర్క్స్ అన్నీ పూర్తయ్యి, చేతికి వస్తే కానీ విశ్వంభర రిలీజ్ డేట్ గురించి ఓ క్లారిటీ రాలేదు. జూన్ ఫస్ట్ వీక్ లోనే సీజీ వర్క్ పూర్తి అవాల్సింది కానీ ఇంకా అది పూర్తవలేదు. సీజీ పూర్తైపోయి కాపీ వస్తే ఆగస్ట్ నెలాఖరులో లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. ఇక సినిమా హక్కుల విషయానికొస్తే ఆల్రెడీ విశ్వంభర డిజిటల్ రైట్స్ ను అమెజాన్‌కు, శాటిలైట్ రైట్స్ ను జీకి అమ్మేసినట్టు తెలుస్తోంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు



# నాకు నటించడమే రాదన్నారు



'శతమానం భవతి', కార్తికేయ 2' లాంటి పలు సూపర్ హిట్ చిత్రాల్లో కథానాయికగా తెలుగు ప్రేక్షకులను అలరించారు అను పమ పరమేశ్వరన్. ఆమె నటించిన 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' అనే మలయాళ చిత్రం ఈనెల 27న విడుదలవుతోంది. ఇందులో లాయర్‌గా సురేశ్ గోపీ నటించారు. ఈ సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అను పమ మాట్లాడుతూ 'నాకు నటన రాదంటూ చాలా మంది ట్రోల్ చేశారు. అయినా దర్శకుడు ప్రవీణ్ నాకు అవకాశం ఇచ్చారు. 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' వంటి గొప్ప చిత్రంలో ఎంపిక చేశారు. నాపై నమ్మకంతో ఇలాం టి పాత్రను ఇవ్వడమే నాకు దక్కిన విజయంగా భావిస్తున్నాను. ఇక నుంచి ప్రేక్షకులకు నచ్చే సినిమాలు మాత్రమే అంగీకరించాలని నిర్ణయించుకున్నా. కొవిడ్ సమయంలో నా కెరీర్ పరంగా, జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను' అని చెప్పారు. కాగా, అనుపమ వ్యాఖ్యలపై సురేశ్ గోపీ స్పందించారు. ఒక నటిపై వివక్షను ప్రదర్శించడం మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఇదే తొలిసారి కాదని అన్నారు. 'అనుపమ మాట్లాడిన మాటలు ఆమె హృదయాంతరాళం నుంచి వచ్చాయి. గతంలో నటి సిమ్రాన్ విషయంలోనూ ఇదే విధంగా జరిగింది. మలయాళ చిత్రపరిశ్రమ ఆమెను చిన్నచూపు చూసి ఇండస్ట్రీ వదిలిపోయేలా చేసింది' అని అన్నారు.







Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**